Reg. No. M. 4479. 315862 విడిపత్రిక 3 అణాల

ఆంధ్రపత్రిక

Founder K NAGESWARA RAO. WEEKLY EDITION

Vol. 36. | Andhra Patrika Madras, Sunday, 5-12-43. స్వభానుసం॥ మార్గశీర్ష శుద్ధ అష్టమి | No. 18

Tel: COOPFIRE Phone No. 4861. P.B. No 1249

కో-ఆపరేటివ్ ఫైర్ & జనరల్ ఇన్సూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

హెడ్డాఫీసు:
379, వైనాబజారురోడ్డు, ప్రొవిన్షియల్ కో-ఆపరేటివు బ్యాంకు బిల్డింగు, మదరాసు.

ప్రెసిడెంటు:
దివాన్‌బహదూర్ ఎం. బాలసుందరంనాయుడు, C. I. E.

వైస్ ప్రెసిడెంటు:
రావుబహదూర్ ఎన్.ఆర్. స్వామియప్పమొదలియార్, M. L. C.

1. మీ గృహములకు, చరాస్థులకును, అగ్నిప్రమాదములవల్ల సంభవించు నష్టములకు మా సంఘములో అగ్ని భీమా చేసుకొనిన యెడల మేము మీకు సహాయము చేసెదము.
2. మా సంఘము హిందూదేశములో అగ్ని భీమా వ్యాపారము చేయుటకు ప్రప్రథమములో స్థాపింపబడిన అగ్ని భీమా సహకార సంస్థ.
3. అశాంతి అల్లరులు యెక్కువగాయున్న ఈ రోజులలో మీకు మీ ఆస్థులకు బందిపోటులవలన నష్టములు సంభవించగలవు. ఇట్టి పరిస్థితిలో మా సంఘములో మీరు భీమా చేయిస్తే బందిపోటులవలన మీకు కలిగే నష్టములుకూడ తీరుస్తాము.
4. సహకారసంఘాల రిజస్ట్రారుయొక్క తనిఖీలోబడి మా సంఘము దినదినాభివృద్ధి గాంచుచున్నది.

అన్నిచోట్లను యేజంట్లు కావలెను.
వివరములకు ఈ దినపత్రికి వ్రాయుడు:

నండూరు రామకృష్ణారావు, కాకి రామారావు అండ్ కంపెనీ, ప్రిన్సిపలు యేజంట్లు, పవరుపేట, ఏలూరు.
బాలాంతరపు సూర్యనారాయణరావు, ప్రిన్సిపలు ఏజంటు, కాకినాడ.
జి. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపలు ఏజంటు, పార్కురోడ్డు, బెజవాడ.
ఎ. శ్రీరాములునాయుడు, ప్రిన్సిపలు యేజంటు, బందరు.

పి. షన్ముగం, B. A., సెక్రటరీ, మదరాసు.

కో-ఆపరేటివు ఉద్యమమున పనిచేయుచున్న ప్రముఖులు లిందు డైరెక్టర్లుగానున్నారు.

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.,

హెడ్ ఆఫీసు: మర్కంటైల్ బిల్డింగ్సు, నెం. 9 లాల్‌బజారు, కలకత్తా.
బ్రాంచి ఆఫీసు: 334 తంబుచెట్టివీధి, పో. బా. 150 మదరాసు.
నల్ ఆఫీసు:—లిపెంటరోడ్, బెజవాడ. బ్రాంచి ఆఫీసు:—1101, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ (డక్కన్.

జనరల్ అస్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.,

స్థాపితం 1907. హెడ్డాఫీసు, అజ్మీరు.

1942 మరియొక సుప్రసిద్ధమైన సంవత్సరము

ప్రస్తుత వ్యాపారం	రు. 4,50,00,000 మించినది.
ఆస్థులు దాదాపు	రు. 1,20,00,000 మించినవి.
చెల్లించిన క్లెయిములు	రు. 90,00,000 మించినవి.
ఖర్చుల దామాయిషా యింకా	25% తగ్గినది.

భీమాకు, ప్రతినిధ్యం గాని పనిచేయుటకు లాభదాయకమైన భీమా కంపెనీ

చైర్మన్: బి. ఎన్. జలాన్‌గారు. మెసర్సు. సూరాజ్‌మల్ నగర్‌మల్, కలకత్తా.

జనరల్ మేనేజరు: బ్రహ్మదత్తగారు, బి. ఎస్‌సి., ఎల్ ఎల్. బి., ఎఫ్. ఎస్. ఎస్. (లండన్).

బ్రాంచి మేనేజరు, 111, గాంధీనగర్, బెంగుళూరు సిటీ.
అర్డనైజింగ్ సెక్రెటరీ, 60, జేమ్సు స్ట్రీట్, సికింద్రాబాద్. (డక్కన్)
అర్డనైజరు, 55, లేరువీధి, బళ్లారి.

Distributors:
For Andhra: POORNA PICTURES, BEZWADA.
For Mysore, Nizams, Chittoor and Ceded Districts: CHANDRA FILMS, LTD. BANGALORE

పాన్ ద్యాన్ ఇన్‌ష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్,

(1933 సం॥ ఇండియాలో ఇన్‌కార్పొరేటు చేయబడినది)
ప్రధాన కార్యాలయము—మధుర

బొంబాయి బ్రాంచి: లాయడ్సు బ్యాంకు బిల్డింగు, హార్నబి రోడ్డు, బొంబాయి.
అహమదాబాదు బ్రాంచి: నెం. 1761, గాంధీరోడ్డు, అహమదాబాదు.

వివిధరకముల అగ్ని భీమా.

చందావేసి, చెల్లించిన మూలధనము ...	రు. 15,00,000
ఇన్‌ష్యూరెన్సు ఫన్డ్సు, రిజర్వు ...	రు. 20,84,422
	రు. 35,84,422

చీఫ్ ఏజంట్లు:
మెసర్సు ఎ. & యఫ్. హార్వి,
మధుర, తూత్తుకుడి, అంబాసముద్రము మున్నగునవి.
మెసర్సు కె. యం. యస్. లక్ష్మణయ్యర్ అండ్ సన్సు,
మధుర, దిండివనం, మదరాసు, నగరి, బెజవాడ, కాకినాడ & విజయనగరము.

వివరములకు పై ఆఫీసులలో దేనికైనను వ్రాయవచ్చును.

1944 లో మీ అదృష్టం

మాసఫలాలు రు. 3/- వారఫలాలు రు. 10/-
(దశాభుక్తి, గోచారాదుల ననుసరించి ద్వాదశ భావఫలశుభాశుభాలు, అనుకూల లేదీలతో తెలుపబడును.) జాతకం లేక జననతేది పంపవలెను. వి. పి. ప్రత్యేకం.
బంగారు, వెండి, పేరుపడిన మెయిన్ మార్కెటు ధరలు ఒక్కొక్కటి రు. 25/-
దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులు (కావలి, నెల్లూరుజిల్లా.)



మీకు వర్తమానకాలములో సుఖముగా నుండవచ్చును. కాని భవిష్యత్తు మీకు తెలియదు; మీరు రానున్న అనిశ్చయమైన భావికాలముపై ఆధారపడి దాని దయా దాక్షిణ్యములకు గురి కాగూడదు.
ఇప్పటినుండియే మీ దిన సంపాదన నుంచి కొంత సొమ్మును భవిష్యత్తునకు గాను కూడబెట్టుకొనుట మంచిది.

మీతో సంప్రదింపుదు:—
నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
7, కౌన్సిల్ హౌస్ స్ట్రీట్, కలకత్తా.
మద్రాసు బ్రాంచి:—ఎస్ప్లనేడ్, మదరాసు.

కావలెను

నాణ్యమైన సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతిపట్టణము, బస్తీలోను ఏజంట్లు కావలెను. ఏజన్సీమరతులకు వ్రాసుకొనుడు.
The Federal (India) Cig. Mfg. Co., A.P.M) Lahore. F-2(2-85)

ప్రకటన

మా పేటెంటు ఔషధములు-సమస్త శాస్త్రీయ ఔషధములు, చరక సంహిత వగయిరా గ్రంథములు మావద్దను - మా ఏజంట్లు అందరివద్దను కూడా దొరుకును. కేటలాగు ఉచితము. అడ్రసు:—
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి (M. S. M. Ry.)
తూర్పు గోదావరిజిల్లా

మీ గొంతును చూచుకొనుడు!

అది మీశరీరములో భయంకరవ్యాధులను పుట్టించు పుమరకముల క్రిములు మీలో ప్రవేశించుటకు ముఖద్వారము.
వెంటనే త్వరపడి, యీ ద్వారము గుండా క్రిములు లోపల ప్రవేశింపకుండా కాపాడుకొనుడు.

పుమిలెట్
రుచికరమైన బిళ్ళలు వ్యాధులను నివారించి, రక్షించును. అనాసపండు గుణమిందుగలదు. గొంతు, ఊపిరితిత్తులలోని క్రిముల చంపునది.

బెంగాల్ కెమికల్ వారి ప్రాడక్టు

ముద్రాసు యేజంట్లు:
యస్. దేశాయి గౌండర్ అండ్ కో.,
41, బ్రాడ్‌వే.

చీట్లవేకల అమ్మకము

నికరమైన ధర గ్రోసు రూ॥ 48/- అ.
దిలువ అడ్రసుకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.
ధ్యానసాగర్. లిటో ప్రెస్, బజార్‌వాడి, బొంబాయి 4.
జాబులు ఇంగ్లీషులోగాని, హిందీలోగాని వ్రాయవలెను.
DNYANSAGAR.

అక్షి బ్రాండు (రిజిస్టరీడు)

కమల ఆయిల్
తన్నివొప్పులను శీఘ్రముగ పోగొట్టును
అమర్‌చంద్ శోభాచంద్, P. T. Madras

ఆరోగ్యమునకు

శ్రీపతీస్ సుధ
సమస్తగర్భాశయ వ్యాధులను అద్భుతముగా కుదిర్చి బలమొసంగును
అత్యావసరము
ఒక సీసా రు. 2/14/- పోస్టేజి ప్రత్యేకము.
శ్రీపతి ఫార్మసీ, రేవల్లి.

క్షౌరమునకు గూడ గోద్రెజ్ సబ్బును వాడుడు!

గోద్రెజ్ టాయిలెట్ సబ్బులకువలెనే, విలువైద్రవ్యముల సమ్మేళనము, పరిశుద్ధమైన వనస్పతి సంబంధమగు నూనెల పరిశోధన, (గోద్రెజ్ టాయిలెట్ పరికరములలో వాడబడుచున్నవి) బాహుళ్యముగా తయారుచేయుపద్ధతి మొదలైన పన్నియు గోద్రెజ్ క్షౌరము సబ్బులకునూడ కలిగియున్న ముఖ్యలక్షణములు. క్షౌరనంబంధము లేకుండ చిటచిటలాడు, మంటను యేమాత్రము కలిగింపక, చల్లదనము నొదగూర్చు వనస్పతిమానెల నురుగువల్ల దర్శమునకు రెండువిధముల లాభము కలుగును. ఎంతటి బిరుసుగడ్డముగనైనను దీని నురుగు సుళువుగా క్షౌరము చేసికొనుటకు వీలుకలుగజేయు టాకటి. సుకుమారమైన చర్మమునకునూడ క్షౌరమువలన చల్లదనము గూర్చి మంచి కలిగించుట రెండు. ఇంతేకాకుండ మీకు శేషలేప నురుగుకై శ్రమపడ నవసరములేదు. ధారాళముగ బయలువేరి మన్నుకుగల ఆదిపోక చాలనేపు ఆటులనే నిలిచియుండుటవలన కాలము వృథా కాదు. యేదో ఒకరకము గోద్రెజ్-వనస్పతి సబ్బును వాడి శరీరమును శుభ్రముగాను ఆరోగ్యముగాను సంపాదించుకొనుడు. క్షౌరమునకునూడ గోద్రెజ్-షేవింగ్ స్టిక్‌గాని—రౌండ్‌గాని వాడి సుళువుగ కళాశోభితముగా నుండునట్లు చేసికొనుడు.



గోద్రెజ్ టాయిలెట్ సబ్బులు నం. 1 'పల్మ', నం. 2 'లండన్ బిందు(సీం). ప్రామిసీ టాయిలెట్ సోప్ షేవింగ్ స్టిక్ షేవింగ్ 'రౌండ్' నూటికి నూరుపాళ్లు శుద్ధమైన కరయు, జంతువులక్రొవ్వు చేరలేదనియు గ్యారంటీ యివ్వబడినది.

Godrej గోద్రెజ్ బ్రాండ్
షేవింగ్ స్టిక్
షేవింగ్ 'రౌండ్'

గోద్రెజ్ సోప్సు, లిమిటెడ్. — మదరాసు (164, బ్రాడ్వే); కోయంబత్తూరు (3 థామస్ స్ట్రీట్)

"అతనిశక్తియంతయు ఎక్కడనుండి గలుగుచున్నది"

ఇతర స్త్రీలు తమయొక్క బిడ్డలను చూచి పొగడిన తల్లులు మిక్కిలి సంతోషముగా యుందురు! వారు తమయొక్క బిడ్డలు అట్టి శక్తియు ఆరోగ్యమును గలిగి యుండునట్లు కాపాడుట ఎంత చాతుర్యము. పూర్ణ శక్తిలేని బిడ్డయొక్క బలము తగ్గినంతనే ఆరోగ్యము చెడిపోవు చున్నది. మీ బిడ్డలకు వైటమిన్‌తో గూడినట్టియు తగ్గినటువంటి శక్తిని తిరుగ పొందునట్లు చేయునట్టియు ఆహారము నిచ్చుట ఆవశ్యకము. అట్టి యెడల వైటమిన్‌గల డాల్డా సాయమగు చున్నది. ఆహారమునకు డాల్డాచే విశేష పోషణ శక్తియు వైటమిన్‌ను చేర్పబడుటయే ఆరోగ్యమునకును బలమునకును కారణము. కుటుంబములోని వారందరికిని బలము అవశ్యకము గావున ఆహారమును డాల్డాతో వండుడు.

డాల్డా — దానిలోయున్న విటమిన్లతో శరీరములను దృఢపరచి వ్యర్థపర్చబడిన శక్తిని తిరిగి యిచ్చుచున్నది . . . విటమిన్లతో నిండిన డాల్డా మంచి పోషణ నిష్పత్తిగల ఆహారపదార్థమై యున్నది. ఆహారము దీనితో తయారుచేసిన యెడల, యిది ఆహారమునకు అధికబలము నిచ్చుచున్నది.

విటమిన్లతోనిండిన డాల్డా
శుద్ధవనస్పతి సంబంధమైనదని గ్యారంటీ చేయబడినది
సీలు చేసిన డబ్బాలలో మాత్రమే అమ్మబడు చున్నది

DALDA VANASPATI

HVM. 20-392 TL THE HINDUSTAN VANASPATI MANUFACTURING CO., LTD., BOMBAY

కథలు - గాథలు

శ్రీ దిగవల్లి వేంకటశివరావు

సెనేటు ఆమోదించని కాన్వొకేషన్ అడ్రసు

మద్రాస్ యూనివర్సిటీ అని పిలువబడే చెన్నపురివిశ్వవిద్యాలయం 1857 సంవత్సరంలో స్థాపించబడింది. సర్వకళాశాలలలో చదివి పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి ఈ విశ్వవిద్యాలయంవారు బి. ఏ. మొదలైన పట్టము లివ్వడానికి ప్రతియేటా కాన్వొకేషన్ అనే ఒక పరిమత్తుసభ జరుపుతూవుంటారు. అప్పుడు విశ్వవిద్యాలయం యొక్క 'ఛాన్సిలరు' అనే అధ్యక్షుడూ, 'సెనేటు' అనే పరిమత్తుసభ్యులూ సమావేశమవుతారు. అప్పుడక్కడ సమావేశమైన పట్టభద్రులకు ఒక విద్యాధికునిచేత ఉపన్యాసం యిప్పిస్తూవుంటారు. సాధారణంగా ఈ ఉపన్యాసాలలో ఆయా పట్టముల నందినందుకు ఆ పట్టభద్రులను అభినందిస్తూ వారు నేర్చిన విద్యవలన తమకూ తమ ప్రజలకూ క్షేమలాభాలను కలిగేటట్లు ప్రవర్తించవలసినదనిన్నీ బ్రిటీషు ప్రభుత్వముపట్ల భక్తి కలిగి యుండవలసినదనిన్నీ సలహా యిస్తూవుంటారు. ఒక్కొకప్పుడు విద్యయొక్క ఆవశ్యకత, దానివలని లాభాలూ, బ్రిటీషు ప్రభుత్వమువలని లాభాలనూకూడా వివరిస్తూవుంటారు. దీనిని "కాన్వొకేషను అడ్రెస్" అని అంటారు. విశ్వవిద్యాలయం స్థాపించిన తరవాత కొంతకాలంవరకూ ఉపన్యాసాలివ్వడానికి దొరలనే ఆహ్వానించేవారుగాని దేశీయప్రముఖులను ఆహ్వానించేవారుకారు. తరవాత తరవాత ప్రభుత్వమువారి గౌరవానికి పాత్రులైన దేశీయులచేతకూడా యీ ఉపన్యాసా లిప్పించడం ప్రారంభించారు.

1865 వ సంవత్సరం

"కాన్వొకేషను అడ్రెసు"లనే ఈ ఉపన్యాసాలను విశ్వవిద్యాలయాధికారులే అచ్చువేయించి ప్రకటిస్తారు. విశ్వవిద్యాలయం స్థాపించినప్పటినుండి ఇప్పటివరకూ ఒక్క 1865 సంవత్సరంలో జరిగిన కాన్వొకేషనులో యివ్వబడిన ఉపన్యాసం తప్ప తక్కిన ఉపన్యాసాలన్నీ అచ్చువేయబడివున్నాయి. 1865 సంవత్సరం కాన్వొకేషను అడ్రెసుమాత్రం చెన్నపట్నం విశ్వవిద్యాలయం సెనేటువారు అచ్చువేసి ప్రకటించలేదు. దానిని ప్రకటించకూడదని కూడా తీర్మానించారు! అది ఒక చిత్రకథ.

రిచార్డ్సుగారి ఉపన్యాసం

1865 లో జరిగిన కాన్వొకేషనులో పట్టభద్రులకు ఉద్బోధక ఉపన్యాసం యివ్వడానికి సెనేటులో ఒక సభ్యుడున్నూ క్రైస్తవ మతబోధకుడున్నూ అయిన రెవరెండ్. జే. రిచార్డ్సుగారిని ఆహ్వానించారు. విశ్వవిద్యాలయ పరిమత్తు కాన్వొకేషను సభ 1865 సం॥ ఏప్రిలు 4 వ తేదిన చెన్నపట్నం గవర్నరుగారి బ్యాంక్వెటింగ్ హాలు అనే మందిరంలో జరిగింది. అప్పటి కింకా "సెనేటు హౌసు" నట్టలేదు.

"సర్వందాహచక్రవర్తియైన ఇంగ్లీషు రాజుకి ప్రతినిధిగా వున్న గవర్నరుగారు ఘనులైన సభాసదుల సమక్షంలో, కొంతవరకు ఉదారమైన మంచి విద్యను మీరు పొందినందుకు బాధలాగా, నిదర్శన పత్రాలను మీకు ప్రసాదించినందువల్ల, విద్యాలాభమును పొందినవారు నాగరిక ప్రజాసంఘాలలో పొందడానికి వీలైన లాభాలను పొందుటకు మీకు అవకాశం కల్పించినందుకు అభినందిస్తున్నానని రిచార్డ్సుగారు పట్టభద్రులను అభినందిస్తూ తాము స్వవిషయంలోనూ తమ్ము పరిపాలించే ప్రభుత్వం విషయంలోనూ తమతోడి ప్రజలవిషయములోనూ నిర్వహించవలసిన బాధ్యతలను గురించి బుద్ధులు చెప్పడం ప్రారంభించాడు.

ఈ బి. ఏ. పట్టం పొందినాముకదా అని గర్వపడవద్దనిన్నీ ఇది చాలా సామాన్యమైన పట్టమనిన్నీ దీనికంటె గౌరవనీయమైన పట్టములు పొందవలెననిన్నీ తాము సేర్చుకొన్న దికూడా బహు స్వల్పమనిన్నీ సేర్చుకోవలసినది చాలా వున్నదనిన్నీ హెచ్చరించాడు.

ఇంత ఉన్నతవిద్యను గరపడానికి విద్యాసంస్థలను స్థాపించినందుకు ఇంగ్లీషు దొరతనముపట్ల శాశ్వతంగా కృతజ్ఞత కలిగి ఉండాలనిన్నీ తమ పరిపాలనకిందవున్న జాతులన్నింటినీ పైకి తీసి వారిస్థితిని బాగుపరచడమే మా యింగ్లీషుజాతివారి వుద్దేశ్యమనిన్నీ ఈ దేశంలో అజ్ఞానమువల్లను అసహనమువల్లను పూర్వాచారానికి దాసులైనందువల్లను వర్ణాశ్రమ ధర్మమనే ఘోరమైనదురాచారము ఈ దేశమంతటా అంధకారంలాగ ఆవరించి జనసామాన్యాన్ని దాస్యంలో పడవేసి, వారు లేవలేకుండా అణచివుంచిన దనిన్నీ, ఉదారమైన విద్యను ప్రసాదించడంలో బ్రిటీషుప్రభుత్వంవారి వుద్దేశ్యం ఈ దుస్థితిని పోగొట్టడానికి మీరు గట్టిగా ప్రయత్నిస్తారనే ననిన్నీ రిచార్డ్సుగారు ఉద్బోధించారు.

పాశ్చాత్య విజ్ఞానాన్ని నాగరకతను ఈ దేశ ప్రజలలో వ్యాపింపచెయ్యాలని యింగ్లీషువారి వుద్దేశ్యమనిన్నీ ఇంగ్లీషుభాష ద్వారా అది జనసామాన్యానికి చేరడం దుష్కరమనిన్నీ ఈ కొత్తభావాలను దేశభాషలలోకి పరివర్తనచేసే వ్యాపింపచేసే భారం మీ యందు వున్నదనిన్నీ సెలవిచ్చాడు. (సశేషము)

జండు

బాలామృతం

బలహీనమైన బిడ్డలకు పుష్టియును, బలమును ఆరోగ్యమునిచ్చును.

ధర బుడ్డి 1 కి రు 0-15-0

క్యాటలాగుకావలసినవారు ఈక్రిందివారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

మదరాసురాజధాని ఏజంట్లు:—

దామోదర్ అండు కంపెనీ,

118 వైనప్పనాయకన్ వీధి, మదరాసు.

జండు స్వచ్ఛమైన మందులును ఆంధ్రదేశములో జండు ఏజెంట్లవద్దనే కొనవలయును. ఇతర చోట్లలో కొనరాదు.

అమెరికాలో భూసారరక్షణ

సంయుక్తరాష్ట్రముల భూసార రక్షణ సర్వీసువారి కార్యమును వర్ణిస్తూ, "ఈ ఏజన్సీ వర్షానంతరం ప్రవహించే చిన్నచిన్న వరులను మందగిల్లచేసి భూసారపు కోతను నిరోధించవలెనని కృషలకు బోధిస్తూ ఉంది" అని 'లైఫ్' మాగజీను వర్తమాన సంచిక వ్రాస్తూవున్నది.

"ముఖ్యంగా నేర్చుకోవలసిన సంగతులు: ఇట్టపల్లములుగా ఉన్న భూభాగములో చదునుగా ఉండే సమతలమును మాత్రమే దున్నవలెగాని వర్షజలానికి భారాశిపు మార్గం ఏర్పడేలాను ఏటవాలు ప్రదేశములను దున్నకూడదు. మరీ ఏటవాలుగా ఉండే కొండబోదుల పొలాలలో లవంగాలూ లేక కర్జూరవంటి లోతుగా వేళ్లు ప్రాకి నీటిని నిలువరించుకో గలిగేపంటలను పెయ్యాలి. మంచి భూరక్షణమంటే నేలను కాపాడడమాత్రమే కాదు. ఎకరానికి 20% ఎక్కువ పంట లభించేలాగుకూడా చూసుకోవాలి ఒకసారి వకపంటను, రెండోసారి వేరొకదానినీ, మూడోసారి మొదటిదానినీ ఇట్లే వారివారిగా పంటవేయగలిగేపద్ధతి అవలంబించాలి."

ఊసులు

గౌరవాగౌరవాలు

ఆంధ్రభాష ద్రవిడభాషయని కొందరును, ప్రాకృతభాషయని కొందరును సిద్ధాంతమును జేయుచున్నారు. ఆంధ్రభాషకు ద్రావిడజననముగాని, ప్రాకృతి బాంధవ్యముగాని గౌరవాగౌరవములకుం గారణము గాజాలదు. తెలుఁగుతమిళ కర్ణాటక భాష లాకజాతి భాషలగుటవలనను, తెలుఁగుభాషకుఁగల గౌరవమునకు లోపము గలుగదు. తెలుఁగునకు సంస్కృత ప్రాకృత భాషల బాంధవ్యమును బ్రతిపాదించుటవలన దాని గౌరవము హెచ్చదు. ఆంధ్రభాషావాఙ్మయముల యాన్నత్య మునకు స్వకీయప్రతిభ సాధనముగాని పరకీయసంబంధము కారణము గాఁజాలదు.

—కాశీనాథుని నాగేశ్వరరావు.

* * *

సహగమనం మాన్పించిం దెవరు?

సతి [లేక సహగమనము] అను క్రూర ఆచారమును [లార్డ్ విలియం] బెంటిక్ మాన్పించె వని అందరు అతనిని పొగడుచున్నారు. కాని, యీకీర్తి నిజముగ రాజా రామమోహనరాయలవారిదిగాని, బెంటికుం కాదు, రామమోహనరాయలవారి సలహా సహాయము,పట్టుదల,ధైర్యసాహసములు లేకపోయినచో బెంటికు యీవిషయమై యేమియు చేయలేకపోయెడివాడే. ఇందుకు బెంటికు రాయలవారికి కృతజ్ఞుడుగ నుండవలసు మారుగ రాయలవారికి పొడుచుయిచ్చిన 'రాజా' బిరుదమును తా నంగీకరించక సీమలో ఆయనచేయుచున్నపనికి అనేక ఆటంకములు గలిగించి అనేకవిధముల ఖేదించెను.

మేజరు బి. డి. బాసు

* * *

మరుగుదొడ్లు

మన మరుగుదొడ్లను మనమే శుభ్రపరచుకో కలిగేటంత సుస్థితిలో నుంచుకోవాలి. ఈదొడ్లను శుభ్రపరచను ప్రత్యేకంగా ఒక జాతికి చెందిన మానవులుపుట్టి ఉన్నారని అనుకోకుండా, మీరే ఆపనిని చేసుకోవలసి ఉంటుందని నుత్తిస్తే అందులో కష్టమేమీ లేదు. ఈ కార్యాన్ని నేర్చుకో నిన్ద, జబ్బుమనిషి కెలా శుశ్రూషచేయడమన్నది మీరు గ్రహించలేరు. సామ్యవాదంలో హంసపాది [మొదటిమెట్టు] పాకీపని. ఎందువల్లనంటే జీవితంలో యిదే అత్యవసరసేవ గనుక మన భోజనంలో శుభ్రత ఎలా ఎంత అవసరమో, పాకీపనిలోగూడా శుభ్రత అలాగే అంతే అవసరం. ముందుపాక పనివిషయం జాగ్రత్త పుచ్చుకోనిది మీరు రాష్ట్రాన్ని చక్కగా సాగించలేరు. భారతదేశానికి స్వాతంత్ర్యముండి, స్వపరిపాలన ఏర్పడి, ప్రతిపౌరస్వత్వ హక్కులు ఇతరులతోపాటు తనకు ఉన్నాయనీ, తానూ స్వతంత్రుడననీ అనుకునేరోజుల్లో పాకీవారి కొరత ఇంగ్లాండుకు కటు రంపలేం.

—చక్రవర్తుల రాజగోపాలాచారి.

అమెరికా అభివృద్ధికి భారతశాస్త్రజ్ఞులతో డ్వాటు

ఇటీవల స్థాపితమైన ఆల్ ఇండియా వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధక మండలికి (బోర్డుకు) డైరెక్టరుగా పని చేస్తున్న సర్. శాంతిస్వరూపభట్నాగరుగారి 'పగలనిడబ్బాలను' నిర్మించేపద్ధతి కనిపెట్టారు. లోపల ద్రవపదార్థము లున్నా సరే విమానములనుండి ఈడబ్బాలు రాతివంటి గట్టినేలమీద పడినప్పటికి పగులవు. అక్కడక్కడ దూరదూరంగాయుద్ధ శిబిరాల్లోనూ, సాధారణంగా భూమిమార్గమున పోవడానికి సాధ్యంగాని స్థలాలకు ముందుగా ఎట్లో సాగిపోయి ఏర్పరుచుకొన్న సైనికస్థావరాల్లోనూ నిలిచియున్న మిత్రసేనలపటాలాలకు ఈ డబ్బాలవల్ల మంచి సహాయం లభిస్తూఉంది.

మిషిగనురాష్ట్రములోని డెట్రాయిటు నగరపు ఇండియను రసాయనవేత్త డా. కె. యన్. కజ్జూగారు కొందరు అమెరికా రసాయనవేత్తలతో గలిసి ఆకుపచ్చ మొదలగు కొన్నిరంగుపూతలను గనిపెట్టినారు ఈపూతలవేసిన పదార్థాలు చుట్టు ప్రక్కలనున్న చెట్లుచేమలనుండి విడిపర్చడానికి ఇన్ఫ్రారెడ్ ఫొటోగ్రఫీద్వారా సైనికులు విడిపర్చడానికి వీలుండదు. ఇల్లినోయిస్ యూనివర్సిటీకి జెందిన డా. ఆలంజిత్ డి. సిరిగుహూడా ఈ కజ్జూగారి కనుగొట్టు విద్యకు కొన్నిప్రధానసహాయాలను గావించారు. ఈసింగు అమెరికాను వాసంగా ఏర్పరుచుకొన్న ఇండియను. ముందాదీవిముందు అమెరికనుసేన జపానీయులమీద వేసిన ప్రాణాంతకపు అగ్నిబాణాలను గనిపెట్టిందీ కనిపెంగుగారే.

ఇండియాలోని ప్రఖ్యాత వైజ్ఞానికుల సంఖ్యా ప్రమాణం అత్యుచ్ఛస్థానంలో వున్నదని ఒక మేగజీను వ్రాస్తున్నది.

ఆదిలో ఇండియానుండి వచ్చి ఇప్పుడు సంయుక్తరాష్ట్రాల్లో పరిశోధనలు గావిస్తున్న వైజ్ఞానికుల సంఖ్యాప్రమాణం ఇంకా ఉన్నతమైనది.

అరేబియన్ నైట్సు కథలు

[అనువాదం : కీ॥ శే॥ బసవరాజు వేంకట అప్పారావు]

మూడవ సన్యాసి కథ

నేనొక రాజకుమారుడను. నాతండ్రిపేరు క్షేమిబు. నాపేరు అగీబు. నాతండ్రి మరణానంతరమున నేను రాజ్యమునకు వచ్చితిని. మానగర మొకసముద్రతీరమున నుండుటచే మాసంరక్షణార్థ మొకనౌకాదళమును, వాణిజ్యాభివృద్ధికి గొన్ని ఓడలును, విలాసమునకు చిన్నపడవలను ఉండినవి. నాకు సంతతము సముద్రమున ప్రయాణముచేయుటయం దభిలాష మెండుగ నుండుటచే, నేను కరుచుగా పడిపడు నైదుదినముల ప్రయాణమున కన్న మాదీవులకు భోయివచ్చుచుండుట నాకుక. ఒకనాడు రెండుమూడు మాసములు ప్రయాణములో సముద్రముపై గడపవలెనని బుద్ధికలిగి, తగిన ఆహారసామగ్రిని, పరివారమును తీసికొని, పదిఓడలతో బయలుదేరితిని. ఇరువది దినములు గడచునప్పటికి సముద్రమున తుపానుపుట్టి మమ్ములను భయభ్రాంతుల గావించినది. కాని దైవకృపవలన మరునాటి ఉదయమున వది యంతయు తగ్గినది. కాని మేము దారితప్పితిమి. ఓడకెప్తాను యేమియు చేయలాలక గాలివిసరున ప్రోయెట్లుబోవునో అట్లే బోనిచ్చుచుండెనా, తుదకొత డొకనేవకుని ఓడకొయ్యపై కెక్కించి చుట్టుప్రక్కలనేమైన భూమి యగపడుచుండెనేమో చూడుమని చెప్పెను. నేవకుడు పైకిబోయి, "అయ్యా: ఏమియు కంటబడుటలేదు. ఏదియో దూరమున నొక వస్తువు నల్లగను, ఒకప్పుడు తెల్లగను కన్పించుచున్నది" యని చెప్పెను. అప్పుడు కెప్తాను విచారపడనుదై "ఓరాజా! మనకు మరణము నృవము. రాత్రిమనము దారిదప్పి యిచ్చటబడితిమి. రేపు సాయంకాలమునకరికి మనము మృత్యువాతబడుదుము. ఆదూరమున దృగ్గోచరమగుచున్నది నూదంటు పర్వతము. కొయలులూడి ఆ వైపునకే మనలనీడ్చుకొని పోవుచున్నవి. ఆపర్వతమును సమీపించునప్పటికి ఓడల మేకులన్నియు నూడిపోయి దాని కంటకొనును; ఓడ లన్నియు తుత్తునియలగును, అనేకఓడ లీవిధముగ నాశనములైనవి. ఆ పర్వతాగ్రమున నొక యిత్తడిగృహము కలదు. దానిపైని యిత్తడిగుఱ్ఱమును, ఒక అశ్వికుడును యుందురు. వీనిహస్తమున మంత్రాక్షరములు కల కత్తియుండును. వాడే యీ సర్వనాశమునకు గారణము. ఆ అశ్వమును, అశ్వికుడు కూలద్రోయబడువరకు నీదుర్గతి తొలంగదు" యని మనవిచేసెను. ఇక మరణము తప్పదని మాప్రాణములపై నిరాశజెంది ఆరాత్రియంతయు నిద్దురలేక విచారముతో గడపితిమి. మరునాడు కెప్తాను చెప్పిన విధమున మాయోడ ముక్కలు ముక్కలైనది. నాపరివారమంతయు సముద్రమధ్యమున నుసురుల విడచిరి. కాని దైవము రక్షింపసెంపటనే నేనొకలో నొక ఓడకొయ్యను ఊతగా గొని పర్వతసమీపమునకు చేరగలిగితిని. కొంతవర కీటునటుతిరుగగా పర్వతశిఖరమునకు పోవుటకు మెట్లవంటి దారియొకటి కనుపించినది. నేను నామార్గమునుబట్టిపోయి, ఆయిత్తడిగృహమునుజేరి, ఆహారమును, ఆ అశ్వికుని గాంచితిని. నాకు పట్టరాని సంతోషము కలిగినది. అంత దైవమును ప్రార్థించి, పిమ్మట నాగృహమున పరుండి నిద్రించితిని. నేను గాఢనిద్రాపరవశుడనైయుండగా కలలో నెవరో కనబడి యీ విధముగ చెప్పినట్లాయెను "అయ్యా! నీవు మేల్కొనినప్పుడు నీ కాళ్లక్రింద నున్న నేలను త్రవ్వుము. అచ్చట నొక యిత్తడి విల్లును, మంత్రాక్షరములు గల మూడు బాణములను నీకు దొరుకును వానితో నీ అశ్వికుని కూలద్రోసి ప్రపంచమునకు గలుగుచున్న మహా విపత్తును తొలగింపుము. వాడప్పుడు సముద్రములో పడును. అశ్వము క్రిందపడిపోవును. అంతనశ్వము నచ్చటనే పాతిపెట్టుము. తోడనే సముద్ర మల్లకల్లోలమై ఉప్పొంగును. అప్పుడిక నొక యిత్తడి మనుష్యుడొక నావను తీసికొని నీదొరకు తీసికొనివచ్చును. ఏమియు మాటలాడక దానిపై నెక్కుము. కాని అందున్నంతకాలమును దేవునిపేరు తలపెట్టకుము. వాడు నిన్ను సురక్షితముగ నీపట్టణము కేర్చగలడు. దైవనామమును స్మరించితివా, ఆ నావయు, వాడునుకూడ అదృశ్యులై నిన్ను నడిసముద్రమున ముంచుదురు." నాకు వెంటనే మేలుకువ వచ్చినది. తక్షణమే కలలో చెప్పిన సలహాను తూచా తప్పకుండగ నమసరించితిని. ఆ ప్రకారమే యన్నికార్యములను జరిగినవి. ఇత్తడి మనుష్యుడు వాకై గొని తెచ్చిన పడవ నెక్కితిని. మార్గమధ్యమున నాఅదృష్టమునకు మనమున నెంతయు నుప్పొంగుచు అంతయు విధాతృకృత్య మని తలచి, యీ విధముగ సంరక్షించిన సర్వేశ్వరుడు వందనీయుడ ని యంటిని. తక్షణమే, పడవమునిగిపోయినది. వింత మనుష్యుడు మాయమయ్యెను. నె నీతనిచేర్చినవాడ పులవలన కొంతవడి నీటిపై తేలగలిగితిని. కాని పిమ్మట ఆయాసము కలిగినది. విధివశమున నొక పెద్ద కెరటమొకటి నన్నీడ్చుకొనివచ్చి ఒకయొడ్డునకు కొట్టివేసెను. ఆ రాత్రికా సముద్రతీరమందలి యిసుకలోనే పరుండి, మరునాడుదయమున లేచి నలుకెలసలజాచితిని. నలువైపులను మహారణ్యము తప్ప నేదియు దృగ్గోచరముకాలేదు. కాని సముద్రములో కొంతదూరమున నొకఓడ

[6 వ పేజీ చూడుడు]

కొత్త ప్రచురణలు

విద్యారణ్యుడు

[శ్రీ దండిపల్లి వేంకటసుబ్బశాస్త్రిగారు. ధర అర్ధరూపాయి. కర్నూలులోని బాలసరస్వతీ బుక్ డిపోవారు పబ్లిషర్సు].

సురజాడ అప్పారావు వచనరూపకాన్ని ప్రతిష్ఠించి బాటలువేశి పోయాడు. ఆతగువాత చెప్పుకోతగ్గ వచననాటకాలు రాకపోడం మన దురదృష్టం. వచననాటకం వ్రాయడానికి ఎంతో నేర్పుకూర్పు లవసరం. తాత్పర్యం ఛందస్సులో వ్రాసి కవిత్వం అని మురిసిపోడమూ, గబగబా ఒక వ్యాసాన్ని పదిపాత్రలచేత అనిపించి రూపకం అని మురిసిపోడమూ మన సాహిత్యవీరులు జరుపుతున్నది. రూపకల్పన, చిత్తవృత్తి నిరూపణ, మాటకు మాటా ఎలా మ్రోగి, ఏవీ మార్పులను తెస్తుందో గమనించకపోవడమూ ఇట గమనించతగ్గది.

'విద్యారణ్యుడు' అనే యీ ఏకాంకికలో పాత్రోన్మీలనాదులు మన కగ్గనపడవు. వెనకాముందూ చూచుకొని ఒకేఒక చూపూ పరుగూ ఉన్నవి. అంతే. ఐదురంగాలుగా విభాగించబడ్డ వాకోవాక్య వ్యాసం (essay) అనవచ్చా దీన్ని? అని ప్రశ్నించుకుంటే అవుననిపిస్తుంది మరి.

సోవియట్ సంయుక్తరాష్ట్రాల్-మనమిత్రరాజ్యం

[డి. ఎన్. ప్రిట్. అనువరణ, సామ్యవాదిది. ధర ఎనిమిదణాలు. ప్రకాశకులు: సంస్కృతి (గ్రంథమండలి, బంగల్ బిల్డింగ్స్ పెరంబూరు పోస్టు, మద్రాసు.]

"నిజం అణచి ఉంచడానికి మహా కష్టమైన వస్తువు. ఎందుచేతనంటే (నిజం) ఒకమారు తప్పించుకున్నదా, తనకథను ప్రపంచమంతా చాటుతుంది. నిజాన్ని అణచిపెట్టేవారిని ఎవ్వరూ, నమ్మరు."

ఈ నిజాన్ని ఉద్ఘాటించి, రష్యన్ సంపత్తినీ, పట్టుదలనూ, వారి 'సత్యత'నూ వారి 'శుచిత్వ'మునూ లోతుగా దిగి శోధించి శోధించి ప్రిట్ గారు దీనిని వ్రాసినట్లు గ్రంథంలో ప్రతిచోటా కనబడుతుంది. ఈ యుద్ధంపట్ల రష్యన్లూ, రష్యన్ల పట్ల తుదితేరులూ చూపుతున్న వైఖరిని ఈ గ్రంథం బహుచక్కగా తెలుపుచున్నది.

శోచనీయమైన విషయము.

కోటా, తదితర నిర్బంధాలవల్ల వైద్యులకు, ప్రజలకు ఏంజియర్సు ఎమల్షను Angier's Emulsion స్టాకు తక్కువకావడం శోచనీయమైన విషయం.

మార్కెటులకు సరకు సరఫరాచేయుటకు మా శాయశక్తులా పాటుపడుతున్నామని మా ఖాతాదారులందరు తెలిసికొనగోరెదము. కాని యీ యుద్ధపరిస్థితులవలన, ఒక్కొక్కప్పుడు సరఫరాలు చాలినంత ఉండకపోవచ్చును.

వర్తకులను నిందించవద్దు—వారు మా సరకులలోకేగుంజు, యితరసరకుల లోటునుకూడా పరిరక్షవలెను. 'ఏంజియర్సు ఎమల్షన్' 'Angier's Emulsion' సరఫరాలను పొందుటకికి, మానవ మాత్రుడు చేయగల్గిందంతా వారుచేశారంటే, మీరు నమ్ముతారని మొదుతాము. యుద్ధప్రతిబంధకములవలన నష్టములు సంభవించినవి.

ANGIER'S Emulsion

జ్వరమునుంచి కాపాడుకొండి!

కార్నిక్

ఏగ్యు మిక్సర్

మన్యజ్వరము, మలేరియా, వంతుజ్వరము మొదలైనవాటిని పోగొట్టుటకు ప్రసిద్ధమైన ఔషధము. కేవలం 2, 3 డోసులు తీసుకొన్నంతమాత్రముననే జ్వరమువదలి, రోగికి విశ్రాంతికలుగుతుంది.

కార్నిక్ బ్రదర్సు, పి. పి. రోడ్, బొంబాయి. 4.

అమ్మకందారు, శోభాచెంద్ పి. టి. మద్రాసు

భారతీయ సరోవరములు ★ కె. యస్. యన్. రావు నాయుడు

చిల్కా సరోవరం

ఈ సరోవరమును "చిల్కసముద్రము, చిల్కా సరోవరము - చిల్కసరస్సు" అని పిలుచుట భారతీయులలో ఆచారమైనది. ఇది ఒరిస్సా రాష్ట్రమున మిగుల పేరెన్నికగాంచి వందలాది మైళ్లు కొలదిగ వ్యాపించి తూర్పున బంగాళాఖాతమున కలియుచున్నది. దీని తీరమునుండి పోవు మద్రాసు - కలకత్తా అమోమార్గమందలి బొగబండిలోని ప్రయాణికులు యీ సరోవరము సమీపించగనే ఒకరిమీద నొకరు పడుచున్నను లక్ష్యపెట్టక రెప్పవేయక చూచుచుందురు. ఈ సరోవర ప్రాంతమున చేపలను వేటాడి జీవించే పల్లెవాండ్రపడవలు (తెప్పలు) చూచుటకంతయో ముచ్చటగా నుండును. దీని చుట్టును గల అరణ్యప్రదేశములో పూర్వ మొకప్పుడు క్రూరజంతువులు విచ్చలవిడిగా సంచరించుచూ ప్రజలకు హానిచేయుచుండ ప్రభుత్వమువారు వాటిని రూపుమాపి తీరమునంతటిని మైదానప్రదేశముగ జేసిరి. అయినను దట్టముగా పెరిగిన మొగిలి డొంకల (వనములు)లో గొప్పగొప్ప సర్పములు కాన్పించుచుండును. సరోవర మధ్యభాగమున పడవల (తెప్పల)లో పోయి చేపలను వేటాడే పల్లెవాండ్రు పైలు ప్రయాణికుల కంటికి నీటిపక్షులవలె అగపడుచుందురు. అత్యయతీరములవలె నంపులుగుంపులుగ సరోవరము పొడుగునా ఎగురుచుండు వివిధరకాల నీటిపక్షులు చూచుట కెంతయో హృదయానందదాయకముగ నుండును. తూర్పుదెసను లేబ్రాయపుటరుణకాంతులతో బాలార్కబింబము బయలువెడలునపుడు యీ సరోవర మధ్యభాగమును చించుకొని వచ్చుచున్నటుల గోచరించును. ఈ సరోవర ప్రాంతమున గల పట్టణాల్లో అనేక జగన్నాథ దేవాలయాలు గలవు. ఉత్కళ రాష్ట్రీయులీ సరోవరాన్ని పరమపావనముగ నెంచి పుణ్యకాలావసరములయాల్లో జలకమాడుదురు.

శ్రీ జగన్నాథమునకు మార్గము

పూర్వము యినుపదారి (అయోమార్గము) లేనపుడు కాలినడకను బోవువారు గాక శ్రీమంతులను యాత్రాపరు లందరు యీ సరోవరమార్గమున పడవలలో శ్రీ జగన్నాథ క్షేత్రము(పూరీ)నకు పోయి జగన్నాథుని దర్శించి వచ్చుచుండిరి. అటుల పోవుటకు వారమదినములు పట్టుచుండెడిదట.

పల్లెవాండ్రు

ఎండ - వాన - చలిబాధలకు అలవాటుపడి యీ సరోవరమందలి చేపలను వేటాడి అమ్ముకొని జీవించే పల్లెవాండ్ర గుడిసెలు దీనితీరమునకు కొంతదూరమున గలవు. ఆ పల్లెవాండ్రలో స్త్రీలకు దప్ప పురుషులకు గోచినుడ్డ (మొలకు చుట్టుకొనేగుడ్డ) మినహాయించి యింకొకబట్ట యెక్కడా కాన్పించదు. వీరు సరోవర మధ్యభాగమున వేటకు పోవునపుడు జలదేవతనుగూర్చి పాడి శృంగారరసము లొలికించు హాస్యపుపాటలు మరతుమన్నను మరపునకు రావు. వీరు నీటిలో యెంతకష్టపడి చేపలను వేటాడుచుండో ఒడ్డునకు చేయనపుడు బడలిక నందుటకై ఎక్కువగా మద్యము సేవించెదరు. వీరిచే వేటాడబడిన చేపలన్నియూ ఆయాప్రాంతాల్లో అమ్ముడుపోక వంగ - వీరోరు రాష్ట్రాలకు మంచులో పెట్టి యెగుమతిచేయబడుచుండును. ఈ పల్లెవాలనుడు చేపలు వేటాడుటకు ముందుగా కంట్రాక్టర్ల వద్ద డబ్బు అడ్వాన్సుగా పుచ్చుకొని వేటకు బయలుదేరుదురట. ఈ సరోవరమున దొరుకు పెద్దచేప లన్నింటిలో ఎండ్రకాయ లుబహురుచ్యముగా నుండు నని తినినవారు చెప్పుచుందురు.

కలెక్టరుకథ

ఈ సరోవరప్రాంతమున ప్రసిద్ధికెక్కిన విలాసభవనాల్లో రంభలోని శ్రీ కళ్లికోట రాజావారిభవనము మిగుల వేడుకగా నుండును. సరోవర మధ్యభాగమున మైదాన ప్రదేశములో ఒకానొక కలెక్టరుబంగళా గలదు. దానిని గూర్చి చిత్రమైనగాథ స్పష్టముగా యీక్రింద వివరింపబడినది.

ఈ ప్రాంతాలకు కలెక్టరుగా వచ్చిన ఒకానొక పాశ్చాత్యుడు ప్రభుత్వధనమును దుబారాగా వ్యయపరచి ఒక చిత్రమైన బంగళాను యీసరోవర మధ్యభాగమున నెలకొల్పుటయేగాక సర్కారుపైకమునంతటిని తన స్వంతఖర్చులకు వినియోగించుచుండుటచే అధికారులకు తెలిసి వానిని అప్రయత్నముగా పరీక్ష (తనిఖీ) చేయగా అప్పటికి కొన్నివేల రూప్యములు న్యాయమయినవుల తెలుసుకొని ఆకలెక్టరును సదవి నుండి తొలగించి యింగ్లాండు దేశమునకు పొమ్మనిరి. కలక్టరు తన మాతృభూమి (ఇంగ్లాండు)కు వచ్చి సిగ్గులజ్జలం విడిచి కలెక్టరు దుస్తులతో పార్లమెంటు భవనముముందు పాకీవానివలె చీపురుతో తుడువ మొదలుపెట్టెను. పార్లమెంటు సభ్యులు యీవింత మనుష్యుని జూచి యెవరు నీవని ప్రశ్నింపగా "ప్రభుత్వముచేసిన పాపివాడ" నని తనకథ నంతయూ చెప్పుకొనెను. పార్లమెంటుసభ్యులు అతని తప్పిదమును మన్నించి మళ్లీ చిలకసముద్రమునకు కలెక్టరుగా పంపిరి. 'పుట్టెతో పుట్టిన బుద్ధి పుడకలతో గాని పోనేర'దనునట్లు ఆకలెక్టరు పదవిలో ప్రవేశించినవెంటనే యథావిధిగా ప్రభుత్వధనమును దుబారాగా ఖర్చుచేయడం-పదవినుండి తొలగింపబడడం-పార్లమెంటుకు అర్జీలు చేయగా పని దొరకడం-యిటుల అనేకసార్లు జరిగినప్పిమ్మట ఆకలెక్టరు ఆవ్వోటనే మృతినందెను. అతడు చచ్చినను ఆబంగళాకు "చిలకసముద్రంకలెక్టరుబంగళా" యను నామము శాశ్వతముగా నిలిచిపోయినది.

ఈ సరోవరమును "చిల్కసముద్రము, చిల్కా సరోవరము - చిల్కసరస్సు" అని పిలుచుట భారతీయులలో ఆచారమైనది. ఇది ఒరిస్సా రాష్ట్రమున మిగుల పేరెన్నికగాంచి వందలాది మైళ్లు కొలదిగ వ్యాపించి తూర్పున బంగాళాఖాతమున కలియుచున్నది. దీని తీరమునుండి పోవు మద్రాసు - కలకత్తా అమోమార్గమందలి బొగబండిలోని ప్రయాణికులు యీ సరోవరము సమీపించగనే ఒకరిమీద నొకరు పడుచున్నను లక్ష్యపెట్టక రెప్పవేయక చూచుచుందురు. ఈ సరోవర ప్రాంతమున చేపలను వేటాడి జీవించే పల్లెవాండ్రపడవలు (తెప్పలు) చూచుటకంతయో ముచ్చటగా నుండును. దీని చుట్టును గల అరణ్యప్రదేశములో పూర్వ మొకప్పుడు క్రూరజంతువులు విచ్చలవిడిగా సంచరించుచూ ప్రజలకు హానిచేయుచుండ ప్రభుత్వమువారు వాటిని రూపుమాపి తీరమునంతటిని మైదానప్రదేశముగ జేసిరి. అయినను దట్టముగా పెరిగిన మొగిలి డొంకల (వనములు)లో గొప్పగొప్ప సర్పములు కాన్పించుచుండును. సరోవర మధ్యభాగమున పడవల (తెప్పల)లో పోయి చేపలను వేటాడే పల్లెవాండ్రు పైలు ప్రయాణికుల కంటికి నీటిపక్షులవలె అగపడుచుందురు. అత్యయతీరములవలె నంపులుగుంపులుగ సరోవరము పొడుగునా ఎగురుచుండు వివిధరకాల నీటిపక్షులు చూచుట కెంతయో హృదయానందదాయకముగ నుండును. తూర్పుదెసను లేబ్రాయపుటరుణకాంతులతో బాలార్కబింబము బయలువెడలునపుడు యీ సరోవర మధ

మన గ్రామాల్లో ఆర్థికజీవనం

మార్పు అనేది అన్నిటిలోను ఉంది. కాలచక్రము తిరుగుచున్న కొద్దీ దేశంలో ప్రతీవస్తువులోను, ప్రతీ విషయం లోను మార్పు కనబడుతుండి—మంచికి గా నీండి చెడ్డకుగానీండి. పాతిక సంవత్సరాలకూ ఇప్పటికీ చూస్తే, దేశంలో ఎంతమార్పు వచ్చిందో కనిపిస్తుంది. ఇంకా వెనుకకు వెడితే మార్పు మరీవుంది.

సమాన అవకాశాలు
రూజా వెల్టు సతి, పాల్ రాబ్సన్ అభిప్రాయాలు

యుద్ధము తరువాత మరలి వచ్చే ఉద్యోగీయులకూ, స్త్రీ లకూ "వాళ్లేమి చేయ దలచుకుంటే దాని నేర్పుకోడానికి వారికి అవకాశం కల్గించాలి" అని ఫ్రాన్క్లిన్ రూజ్వెల్టుసతి వక్కాణించింది. "అందరికీ సమానమైన అవకాశం ఇవ్వాలి."

"ప్రపంచపుదృష్టిలో ఇది ఒక క్రమనిర్వాణానికి పనికివస్తుం" దని ఆమె చెప్పింది.

"ప్రతిపౌరుడూ వైయక్తికంగా తనను సరిదిద్దుకోవడమే ఆలోచించుకోడానికి బదులు విశ్వప్రపంచపు పౌరునిగా గణించుకొని ఆలోచించుకోవడం మంచిది. మనం దేని కోసం పోరాడుతున్నామో అది ఇంతకూ మేలు ఉత్తమమైనదిగా ఉండాలని మనం కోరుతున్నాము" అనీ ఆమె హెచ్చరించింది.

"గ్రామప్రజలను అణగద్రొక్కే కక్షలు, అసహనము, అన్యాయము, పక్షపాతాలూ గమనాన్ని అడ్డగించాయి. ఇవే మనశత్రువు" అని శ్రీమతి రూజ్వెల్టు చెప్పిన వాక్యాలను జ్ఞాపకముంచుకోవలసిన దని అమెరికనులను హెచ్చరించారు రాబ్సనుగారు.

"దరిద్రప్రజానీకంలో జనించిన ఒక మేలుకువమీదనే మన నొప్ప గొప్ప ఆశలన్నీ నిలుకొనివున్నవి. ఫ్రాన్సు, యుగోస్లావియా, నార్వే, డెన్మార్కు, జెకోస్లోవేకియా ప్రజలూదా ప్రపంచంలోని అధోగతిపాలై వున్న జనులందరూ స్వేచ్ఛావకాశాన్నీ, మనవుల చూపేదానను పొందటానికి కృతనిశ్చయులై ఉన్నారు"రని ప్రపంచఖ్యాతిగాంచిన గాయకుడూ, నటుడూ నను ఒక నీగ్రోదొర వెల్లడించాడు.

మన దేశంలో-పట్టణాల్లోనూ, పల్లెల్లోను కూడ నిన్నటికీ నేటికీ కావలసినంత మార్పు చూస్తున్నాం. పల్లెటూళ్లల్లో, ఆర్థికంగా బోలెడంత మార్పు మనం ప్రతిత్యాగమనిస్తున్నాం. అసలు పల్లెజీవనమే నిరాడంబరమయినదనీ, సౌఖ్యదాయకమనీ, వాస యోగ్యమనీ తరచు వింటూంటాం.

స్వయం సంపూర్ణం

పూర్వం పల్లెటూరిజీవనం స్వయం సంతృప్తిగా ఉండేది. అంటే, ఏవూరి కావూళ్లో కావలసినవన్నీ పండించుకొనుట, కావలసిన నూలు ఏయింట కాయింట స్వయంగా తయారు చేసుకొని, ఆ వూరిలోనే బట్టలు నేయించుకొని ఉపయోగించుకొనేవారు. అప్పట్లో ప్రతీగ్రామంలోను ఓ పురోహితుడు, వడ్రంగి, కుమ్మరి, కమ్మరి, కంచరి, మంగలి, చాకలి, సాలె మొదలుగాగల గ్రామమున కుపయోగించే జనాభాకు మాన్యము లిచ్చి, సకలసౌకర్యములు చేకూర్చి గ్రామములకు ఉపయోగపడేటట్టు ఏర్పాట్లు చేసుకొనేవారు. కూలిజనాభాకూడ వూరికి సరిపడేట్లు వూరిని అనుకొని ఉండేది.

అడిగినన్ని జొన్నలు

సామాన్యంగా పల్లెటూళ్లలో వ్యవసాయమే విరివిగా ఉండేది-ఇప్పటికీ అంతే. అయితే, ఆ వ్యవసాయంలో చాలా మార్పు వచ్చింది-అప్పటికీ ఇప్పటికీ. పూర్వం నీటి ఆధారములు తక్కువగా ఉండుటచేత చాలవరకు ఆముదాలు, జొన్న, బుడమవరి మొదలగు మెరకపంటలేగాని ఇప్పటివలె నాటు పస్యములు తక్కువ. తక్కువేమిటి?—వాగులు, ఏర్లు, చెరువులు ఉన్న ఏకొద్ది ప్రదేశాల్లోనో గాని—తక్కిన అన్నిచోట్ల మెట్ట వ్యవసాయమే చేసేవారు. ఇప్పుడు కృష్ణా, గోదావరి, పెన్నా, కావేరీ మొదలైన నదులకు ఆనకట్టలు వగయిరాలు కట్టి, కాలువలు, పిల్లకాలువలు తవ్వి నీటి పారుదల హెచ్చించి, పైరులు చాలా రకములు అనగా వరిధాన్యములు అనేకరకములు, చెరకు, పసపు, అరటి, బత్తాయి, నారింజ వగయిరా ఫలజాతుల తోటలు, వివిధజాతుల కాయకూరలు, పాదులు, మొక్కలు ఒకటేం విటి అనేకరకముల పంటలు సమృద్ధిగా పండేటట్లు చేస్తున్నారు. అందులో డెల్టా గ్రామముల్లో చాల విశేషములుగా పంటలు పండించేటట్లు చేస్తున్నారు. వీటివల్ల పూర్వము ఎరుగని ఆదాయము తీస్తున్నారు. ఈ వ్యవసాయములలో కూడ పూర్వం ఈ వసతు లేవీ లేక, ఏ జొన్నగింజలో చల్లి—

"హస్త అనుగ్రహించి - చిత్త చిత్తగించి
స్వాతి చల్లనచేసి - విశాఖ విసరకుంటే
అనూరాధలో - అడిగినన్ని జొన్నలు"

అని-కేవలము ప్రకృతిపైనే ఆధారపడి-ఆకాశంవంక చూస్తూ ఊరుకుని-మీన మేషాలు లెక్కిస్తూ ఉండేవాళ్లు-వ్యవసాయదార్లు. ఇప్పుడు అలా గాకుండా ఏ కాలమునకు అనుకూలమయిన సస్యములు ఆకాలములలో నాటి హెచ్చుపంటలు-పెచ్చురీతుల పండించుటకు మన రైతులకు అవకాశములు కలిగి ఉన్నవి. పంటలు విరివిగా పండుటకు క్రొత్తక్రొత్త ఎరువులు, విత్తనాలు, మంచి శాస్త్రపరిశోధనములు చేసి తయారుచేయుచుండుటచే, అదనపుటాదాయములు సమకూర్చుటకు అవకాశములు కలుగుచున్నవి.

అయితే, అప్పటికీ, ఇప్పటికీ ఓ తేడా ఉంది. ఆరోజుల్లో పల్లెజీవనం అంటే మహానుట్టుగాను, పొరుపుగాను జరిగేది. అప్పట్లో ఓవూళ్లో ఆముదాలు, ప్రత్తి, గోను, జనపనార, జొన్నలు, నువ్వులు, కందులు, వగయిరా అపరాలు అన్నీ పంటలు పండే వనుకోండి. వాటిని బజారులో పెట్టి అమ్మి సొమ్ముచేసుకొనేవారు కారు-అలా సొమ్ము చేయాలన్నా వీలయేదికాదు కూడాను. రోడ్డులు, సరియైన బజారు ఏర్పాట్లు వగయిరాలు వీలుగా లేకపోవుటచేత ననండి, లేక మరోకారణముచేత ననండి-పూర్వపువాళ్లు ఎంతసేపూ కుటుంబానికి కావలసిన దినుసులన్నీ చక్కగా పండించుకొని వాళ్ల వూళ్లోనే, నలుగురూ సర్దుకొని మరోచోటుకు వెళ్లనక్కర లేకుండా కాలక్షేపము చేస్తూండేవాళ్లు. అంటే ఒకరికి జొన్న పంట ఉంటే, మరోరికి ప్రత్తి పండిందనుకోండి-అప్పుడు వీళ్లజొన్నలు వాళ్ల కిచ్చి, వాళ్లప్రత్తి తీసుకొని, బాసుచేసుకొని, ఇంట్లో వడుకుకొని, నూలు తయారుచేసుకొని ఆవూళ్లోనే బట్టలు నేయించుకొని, కుటుంబము గడపుకుంటూ, ఏలోటూ లేకుండా, కాలక్షేపము చేస్తూండేవాళ్లు. ఈవిధంగా ఒకరి పంటలను ఇంకొకరు మార్చుకొంటూ ఏర్పాటు



శ్రీ బి. ప్రభాకర పట్టాభిరామారావు

చేసుకొంటే-డబ్బిచ్చి సరకు లాట్టే కొనేందుకు వీలుండేదికాదు. అసలు డబ్బిచ్చి కొనుక్కోడంగాని, డబ్బుకు విక్రయించడంగాని అవసరం అంటే లేకుండానే జీవనం జరిగిపోయేది. ఆరోజుల్లో, విరివిగా పండిన సరుకులు డబ్బుకు అమ్ముకోవాలన్నా వసతులుండేవి కావు కూడాను. ఓచోటునుంచి, మరోచోటకు రవాణామార్గాలు లేక సరకులకు ధరలే హెచ్చు ఉండేవికావు. అంచేత, కూపస్థ మండూకం లాగ ఎక్కువయినా తక్కువయినా, ఏచోట పంటలు ఆచోటనే ఉండిపోయి, వాటితోనే కాలక్షేపం చేయవలసి వస్తూండేది.

ఆరోజుల్లో గ్రామనౌకర్లకు, కూలిజనానికి కూడ మామూలుగా చేలో పండిన పంటలనే ఇచ్చేవాళ్లుగాని, రొక్కరూపకముగా ఇచ్చేవారుగాదు - మొన్న మొన్నటివరకు కొన్నికొన్నిచోట్ల ఆ అలవాటు ఉండిగాని ఇప్పుడిప్పుడు గింజలకు బదులు రొక్కం ఇస్తున్నారు.

వీళ్లు

క్రమశ్యా ఉన్నదానితోనే తృప్తిచెంది పస్తుకుపోయే ఏర్పాటు తగ్గిపోయి, ఇంకా హెచ్చుపంటలను పండించాలనీ, అన్నిరకముల నవీనపు వ్యవసాయపు సాగుబడులను చేసి పంటలను వృద్ధిపరచి, నాలుగురాళ్లు చేర్చే మార్గాలు వస్తున్నాయి. పూర్వం కేవలం వర్షాలమీదనే ఆధారపడి ఉండేది వ్యవసాయములు చాలవరకు. విరివిగా వ్యవసాయం చేయడానికి అవకాశములు లేక, ప్రతిచోటా వ్యవసాయం చేయకుండగ వదలివేసిన బంజరులు హెచ్చు గానే ఉండేవి. ఇప్పుడు కొరతననుసరించి కట్టించిన ఆనకట్టలు, తవ్వించిన కాలువలు వగయిరా నీటివనరులచేతను భూమి విరివిగా వ్యవసాయం సాగుబడిలోకి మారింది-ఇంకా మారుతుండికూడాను. ప్రభుత్వమువారి వ్యవసాయశాఖ, పశుసైన్యశాఖలవల రైతుకు చాల ఉపయోగములు కలుగుచున్నవి. మంచి మంచి వృద్ధిపొందినవి త్తనములు, త్వరగా పంటలు పండుటకు విలువయిన ఎఱువులు రైతులకు అందుబాటులో ఉంచుచున్నారు. పంటలుకూడ శీఘ్రకాలములో అక్కరకు వచ్చేటట్లు, కొన్నిచోట్ల సాలుకు, రెండు కూడుపంటలు పండే విత్లు కలిగించినారు.

ఇప్పుడిప్పుడు శ్రద్ధతగ్గుతూవచ్చినా, అప్పట్లో పశుసంపదకూడ ఒక పెద్ద సంపదే రైతుకు. పశుసంతతిని వృద్ధిచేయడానికి విపరీతమయిన శ్రద్ధ చూపించి, చాల ప్రదేశం భూమి, పశుగ్రాసం నిమిత్తం పచ్చికబీళ్లుగా ఉంచేవారు.

పూర్వ మెరుగని ఆర్థికబలమేగా మరి ఇప్పుడు కలిగిన ప్రయాణపు సౌకర్యముల చేత నవనీండి, రోడ్లుమగయిరా రహదారులు వృద్ధిపొందుటచేత నవనీండి, వర్తకపు సదుపాయములు హెచ్చుఅగుటచేత కానీండి, ఈపండినపంటలకు అన్నిటికీ, ఈరోజుల్లో రైతుకు రొక్కపు టాదాయము పెరుగుటకు అవకాశాలేర్పడ్డవి. వెనుకటిరోజులవలెగాక ఇప్పుడు చేలోపండిన ప్రతివస్తువు, రహితు కుటుంబమునకు సంవత్సరము సరిపడేటట్లు చూచుకొని, మిగిలిన దంతా విక్రయించి, ఆదాయము వృద్ధిచేయుచున్నాడు. ఇప్పుడిప్పుడు కాయకూరలుకూడ నవీనపద్ధతుల పైపెంచి, పండించి, అదనపు టాదాయము రైతు తీయగలుగుచున్నాడు. ఇదంతా రహితు పూర్వ మెరుగని ఆర్థిక బలమేగావుంది.

ఇదీగాక పూర్వ మింకో చిక్కుండేది. ప్రస్తుతం ఒరిస్సా, బెంగాలుప్రాంతాల్లో వచ్చినట్టి కరువు కాటకాలు, దేశంలో బహుతరచు, చాలా ప్రదేశాల్లో వస్తూండేవి. దానికి కారణం, రహదారీలు, రవాణా మార్గాలు సరిగా లేకపోవుటేనని చెప్పాలి. ఓ ప్రదేశంలో ఆహారపదార్థాలు తగినన్నిలేక కరువు బయలుదేరితే, మరోచోట ఆహారదినుసులు కావలసినదానికన్న ఎక్కువగా నున్నా అచ్చటకు చేర్చేమార్గం మరిలేదు. రెండేళ్లు బట్లుకూడ ఆరోజుల్లో ప్రజ లెరుగరంటే ఆశ్చర్యమేమీ లేదు. అటువంటప్పుడు ఒకచోటి సరుకులు మరోచోటికి చేరడానికి ఎంత ఇబ్బందిగా వుండేదో ఆలోచించండి.

మనసంపదే బాధకొంత తగ్గేది కాదంటారా?

అప్పట్లో సామాన్యంగా ప్రతీపల్లెలోను కాలము వృథాచేయక వారికి అమరినంతలో గృహపరిశ్రమలు ఏర్పాటుచేసుకొని, నిత్యకృత్యములకు కావలసిన ఆదాయము తీసుకొనేవారు. కొంచెము వెనుకకు జరిగి చూస్తే, బందరులంకాకి అద్దకాలు, చిక్కాలు తీళ్లే దీనికి ప్రబలసాక్ష్యము. [రేపటి పేజీ చూడుడు]

చైనా లక్ష్యం
చాంగ్ కైషేక్ ప్రకటన

లోకోద్ధరణ సంఘములో

చైనా రాయబారవర్గం ప్రోత్సహించవలసిన లక్ష్యం అంతర్జాతీయ సహకారం. సహాయ పునర్నిర్మాణములకు చెందిన కార్యములందు మనం సహకారం చేయలేకుంటే, మనం ఒకరితో ఒకరు సహకారం చేయగల వ్యవహారాలు అత్యల్పములు. మనము విఫలులము గా రాదు. జాతి, మత, ప్రాంతాల తారతమ్యాలు, యుద్ధం పూర్వయుగానికి సంబంధించినవి. యుద్ధానంతరం రాగలదని ఆశించు మన్న నూతనవ్యవస్థ కది ఆధారము కాజాలదు.

ఊళ్లో ముచ్చట

పూర్వమొక సాహెబుగారు పొరుగూరికి ప్రయాణమై పోతూ, మధ్యేమార్గంగా ఒక గ్రామంలో మకాము చేశారు. ఆ ఊళ్లో ఒక సంపన్న బ్రాహ్మణగృహస్థు పూర్వపరిచితుడై యుండడంవల్లనూ, ఆ సాహెబుగారిని యీ బ్రాహ్మణగృహస్థు ఆదరణతో ఆహ్వానించడంవల్లనూ, ఆనాటికి ఆ సాహెబుగారు ఆగృహస్థుయింట్లోనే విందారగించుటకు సంకేతించుకుండా సమ్మతించాడు. శుద్ధమైన భోజనం లభించింది. గారెలు, క్షీరాన్నం వగైరాలతో సహ దివ్యమైన భోజనం లభించింది. ఇవన్నీ తన కోసం ప్రత్యేకంగా చేసిన పదార్థాలు కావనీ తెలుసుకున్నాడు. కాని, వారియింట్లో ఇటికి ఏదో విశేషం ఉండడంవల్లనే తన నిమిత్తమేనా యిన్ని పదార్థాలు విస్తారంగా వడ్డించారని గ్రహించాడు. సంతుష్టిగా సాహెబుగారు భోజనంచేసినపిమ్మట "ఏమండీ పంతులుగారూ! మీయింట్లో మాకు బలే భోజనం పెట్టించారు. ఎందుకూ ఇన్నిపిండి వంటలు చేశారు? ఎందుకూ ఇంత జలసా చేశారు?" అన్నాడు. ఆమాట విని ఆబ్రాహ్మణుడు "ఏమీ విశేషం కేరండీ! నేడు మాయింట్లో శ్రాద్ధంకావడంచేత యీపదార్థాలన్నీ చేశాము" అన్నాడు. "మాకీ భాగ్యంగా ఉంది శ్రాద్ధం. మీకీ ఎప్పుడూ ఇంట్లో ఇల్లా శ్రాద్ధాలూ ఉండాలా అని మేం కోరుతూ ఉన్నాం. అల్లాను ప్రార్థిస్తూ ఉంటాం" అని ఆసాహెబుగారు చాలా ఆదరణాభిమానంతో ఆగృహస్థును దీవించి వెళ్లిపోయినాడు. శ్రాద్ధం అంటే ఏదో గొప్ప శుభకార్యంగా ఆసాహెబుగారు భావించాడు. పెద్ద లెవరో చనిపోయిన రోజు అనిన్నీ, అందుకోసం పిండప్రదానం చేస్తారనిన్నీ, పిండివంటలు చేస్తారనిన్నీ ఆ సాహెబుగారికి అర్థం కాలేదు. అందుకనే ఆయన అవిధంగా దీవించి ఉంటాడు. కాని, నిత్యశ్రాద్ధం ఎవరైనా పెట్టగలడా? నిత్యశ్రాద్ధమైతే వృద్ధిలోకి వస్తాడా ఏ గృహస్థు డయినా? అందులో ఉండే సాధకబాధకాలు సాహెబుగారి కేం తెలుస్తాయి?

శ్రాద్ధం అన్నప్పుడు శ్రద్ధగా పెట్టేదే శ్రాద్ధం. అయితే యితర కార్యావసరాలకు శ్రద్ధ ఉండనక్కరలేదా అని సందేహం వేయించుకున్నాడు. కలుగవచ్చు. కాని సాధారణ క్షుద్రకార్యాలను శ్రద్ధగా చెయ్యవలసినదని ప్రత్యేకం నొక్కి వక్కాణించవలసిన అవసరం లేదు. పెళ్లిగాని పేరంటంగాని ఉత్సాహంతో, ఉల్లాసంతో సహజసిద్ధంగా శ్రద్ధగానే చేస్తారు. తద్దినం అంటే దుర్దినంగా భావించి, వీలు లేకపోతే వినుగు చెంది విరమిస్తామనేవాళ్లు కూడా ఉంటారు.

అందుకనే గతించిన పెద్దలు దానికి శ్రాద్ధం అనే పేరు పెట్టారు. ఒక్క ఉదాహరణ చూడండి. "భావకవిత్వం" అని ప్రత్యేకంగా ఒక రకమైన కవిత్వం ఉంది. అంతమాత్రంచేత యితర కవిత్వాలలోనూ, యితర సాహిత్యగ్రంథాలలోనూ భావం లేకుండాఉంటుందా? భావం లేని కవిత్వం ఉంటుందా? కాని, గాలిమాటకట్టినట్లుగా, గంటికి కన్పించని ప్రేతాత్మలకు పిండప్రదానం చేసినట్లుగా, కథానాయకుడు లేకుండా, కథావస్తువు లేకుండా, తనహృదయంలో పొంగిపారలి వస్తూఉన్న ఆత్మవేదనకొంతించడంకోసం ఆత్మతాపోపశమనార్థం, కవిత్వం చెప్పడం చాలా కష్టం. ఆ కవిత్వం ఆకవి ఎందుకు చెప్పతున్నాడో అర్థం తెలియకుండానే, ఆనందించేవాళ్లు ఉంటారు. ఎట్లా గంటారా? శ్రాద్ధం అంటే ఏమిటో తెలియకుండా విందారగించి సంతుష్టి చెందిన సాహెబుగారు సదా శ్రాద్ధపరంపరాభివృద్ధిగా దీవించి వెళ్లాడా లేదా?

నిజంగా తద్దినాలకోసం ఎదురుచూస్తూ ఉండేవాళ్లుకూడా ప్రపంచంలో ఉన్నారు. మాఊళ్లో తద్దినాలసుబ్బయ్యగారు అవిలేకపోతే, ఎట్లా జీవిస్తున్నాడు? మొన్న నీమధ్య ఆయనకూతురుకు కల్యాణముహూర్తం నిశ్చయిస్తే, సరిగ్గా ఆ ముహూర్తానికే కరణంగారియింట్లో తండ్రి తద్దినం అయింది. సుబ్బయ్యగారికి అది ముఖ్యమా? ఇది ముఖ్యమా? కరణంగారింట్లో ఆయన ఆనాటికి హాజరైతీరాలి. ఆయనకే శ్రద్ధలేకపోతే ఊళ్లోవాళ్లకు శ్రాద్ధం అంటే శ్రద్ధ ఉంటుందా? అందుచేత ఆకల్యాణము హూర్తం మార్పించి మరోకనాటికి వాయిదా వాయిదా వెయ్యడానికి వీలులేనిది ఏదంటే శ్రాద్ధం. పెద్ద లంటే గౌరవం లేనివాళ్ల సంగతి చెప్పడం లేదు. ఆత్మగౌరవం అనేది ఉన్నవానివిషయం అట్లా కాదు. ఆత్మగౌరవం ఉన్నవాడు ఆయుధంచేతబట్టి ధర్మరక్షణార్థం యుద్ధం చేస్తాడా, వెనుకంజవేసి అస్త్రసన్యాసంచేసి విరమిస్తాడా? యుద్ధమైనా అంటే, శ్రాద్ధమైనా అంటే. ఈరోజున యీయుద్ధం మిత్రమండలివారు ఎందుకు చేస్తున్నారు? ప్రపంచనాగరికతా, విజ్ఞానం పాడైపోకుండా రక్షించడంకోసం యుద్ధంచేస్తున్నామంటున్నారు. మనపూర్వులు, మన పెద్దలేర్పాటుచేసిన సంప్రదాయాలున్ను ప్రజాస్వామ్యప్రభుత్వపద్ధతులున్ను నిరంకుశ రూరహంకారులైన శత్రువులు నాశనం చెయ్యకుండా రక్షించడంకోసం, మన పెద్దలను, మన పెద్దలసుద్దులను స్మరించి యుద్ధం చేస్తోంది మిత్రమండలి. శ్రద్ధాభక్తులతో చేస్తున్న యుద్ధం ఇది. కనుక ఇటువంటియుద్ధాలు చెయ్యకుండా విరమించగలమా? నిజంగా ఈయుద్ధంజరుగుతున్నందుకు సంతోషిస్తున్నవాళ్లుఎందరో ఉన్నారు. దానివల్ల ఎంతెంత లాభంఉన్నదోవాళ్లు పూర్తిగా గ్రహించారు ఇంకా దానిలాభం గ్రహిస్తున్నారు. కయ్యాలు సాగుతూ బియ్యాధర హెచ్చితేనేమి? కష్టిలకై యిక్కట్టులైతేనేమి? జీవజనం శోభనంచెయ్యకపోతేనేమి? ప్రపంచం దేనిమీద ఆధారపడిఉన్నదో అది అర్థంచేసుకోవలెనంటారు. ధనమూలమిదం జగత్. కనుక, యీ యుద్ధకాలంలో ధనం సమృద్ధిగా లభిస్తున్నవాడు యింధనం లేదనేలోపం లెక్కచేయడు. వాడికేం? యుద్ధం ఎప్పుడూ ఉండాలని ప్రార్థిస్తాడు. మొన్న ఆమెరికాలో హిట్లర్పాస్పప్రభువు ఉపన్యసిస్తూ వెనుకటి సంగ్రామంలాగున యీ సంగ్రామంకూడా నాలుగేళ్లలో ముగియడానికి సాధ్యంకాదన్నాడు. కాని, శాంతికోసం ప్రయత్నాలు సాగుతూనే ఉన్నాయి. వీరూ వారూ ఏదో మంచిముహూర్తం చూసుకొని నూనెలో ముఖాలు చూసుకొని శాంతిచేసుకుంటే మంచిదని కొందరిమతంగా ఉంది. మనం మాత్రం యుద్ధాలూ శ్రాద్ధాలూ సదా ఉండవలెనని కోరడంలేదు. శ్రాద్ధమైనా యుద్ధమైనా ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః అని ముగించడమే ఆర్యధర్మం. భావసంచారి.

ఉచితం
నిజమయిన చేతిగడియారం
ఒక అద్భుత పరిశోధన
మాజిక్ ఉంగరం

ఇంద్రజాలశక్తి సహాయంతో యీ ఉంగరం తయారుచేయబడినది. దీని ప్రభావం అద్వితీయం. దానిని ధరించినవారికి అసాధ్యమైన కార్యాలుకూడా సాధ్యం అగును. దుష్టగ్రహాలఆటలు సాగవు. ఎవరినైనా వారి చెప్పుచేతలలో నుంచుకోగలరు. ప్రేమ కోర్టువ్యవహారాలలోను, ఉద్యోగములలోను జయంపొంది, అంతులేని ధనం ఆర్జించగలరు. ఇది కేవలం అంగరక్షకుని వంటిది. దీనిని వాడి, ప్రథమరాత్రిలోనే దానిప్రభావాన్ని గమనించండి.

పెలలు రు. 1/15. ప్యాకింగు పోస్టేజీలకు అ. 13 అధిరం. మూడు రు. 5/- 12, రు. 18/-లు మాత్రమే.

ప్రయాణపు లేఖన్న వెల వాపసు యివ్వబడును.

10 సంలు గ్యారంటీ గల నిజమైన చేతిగడియారం ఒకటి ఏకెంట్లకు ఉచితంగా యివ్వబడును. 8(2-111)

EASTERN ARTS ACADEMY (Regd.)
P. Box 233, Lahore.



మీరు ప్రక్కపాపిడి తీసికొన్నను మధ్యపాపిడ తీసికొన్నను వ్రేలాడు జడవేసికొన్నను జడవేసికొని చుట్టచుట్టుకొన్నను లేక ఊరకనే చుట్టచుట్టుకొన్నను మరేవిధముగా నలంకరించుకొన్నను అందమగు విస్తారమయిన కురులు ముఖ్య అవసరము.

కేశవర్ధిని సమృద్ధిగా అందమైన కేశములనుపెంచు.

సహజ సౌందర్యము దేవుని ప్రసాదము. అయితే కురులు అందమును కృషిచేసి మీరు కేశవర్ధిని నల్ల పొందవచ్చును.

చిన్నతనముల్లోనే కేశముల ఆరోగ్యమునకు, కురుల అందమునకు కేశవర్ధినితో పునాది వేయుడు. కేశవర్ధినీ కటాక్షములచే పెంపొందిన కేశములు లేవు. ఎట్టి కురులనయినను వృద్ధిచేయును.

కేశవర్ధిని

అందమైన కేశములనుపెంచి వాటిని గట్టిపర్చు కేశవర్ధిని కొనుడు.

కేశవర్ధిని	అణాలు	0-12-0
కేశవర్ధిని పౌడరు	,,	0-12-0
కేశవర్ధిని క్రీం	రూ.	1-0-0

ప్యాకింగు పోస్టేజి అధికము.

వర్తకులందరివద్దను దొరుకును లేక

సౌత్ యిండియా కెమికలు,
15కి, తిరువెంకటస్వామి రోడ్డు,
ఆర్. యస్. పురము — కోయంబత్తూరు.

గమనిక: —దీనినిపోలిన యితర యిమిటేషన్ నూనెలనుకొని మోసపోవద్దు, మీరు కొనుటకుముందు, దానిమీద "కేశవర్ధిని" మరియు "సౌత్ యిండియా కెమికల్స్" అను పేర్లనుచూచి తీసికొనుడు.

'శ్రీ గణపతిస్'
జ్వర హరి

చలిజ్వరము, వంతుజ్వరము (మలేరియా) పట్టువిడువుగల సర్వజ్వరములను, రెండు, మూడు డోసులకే కుదుర్చు ఔషధరాజము.

వెల: 1 బౌన్స సీసా 1-8 రు. 1/-. వి. పి. ఛార్జీలు ప్రత్యేకము. ప్రతివూరికి ఏజంట్లు కావలెను. వివరములకు నేడే వ్రాయుడు.

డాక్టరు పూల్ల పాపయ్య,
శ్రీ గణపతి ఔషధాలయము,
చేబ్రోలు, గుంటూరుజిల్లా. బ్రాంచి:-చీరాల.

మదనకామేశ్వర లేహ్యం

మేహము, [illegible], నిస్తేజత్వ, శుక్ర నష్టము, [illegible] హరించి మిక్కిలి బ్యాయృద్ధిని, బలమును, ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 కుటుంబాలకు డబ్బి రు. 1/12. వి. పి. రు. 0-9-0 ఖర్చులాగును ఉచితము.

పి. శి. ఏ. అండ్ కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

ఆంధ్ర సర్వస్వము

సరో ముల్తా పంతులవెంకటాచార్యులుగారు, (ఎస్ ఎస్ పోర్టు అత్తి, మదరాసు) ఇలా వ్రాస్తున్నారు:

"ఈ గ్రంథము సమగ్ర విషయ పరిజ్ఞానము, విశేష పరిశోధనా ఫలితముగ ప్రకటింపబడిన సర్వ విషయనిధి"

శ్రీ మాగంటి బాపినీడు సంపాదితము. తెలుగు పుస్తకము. 600 పుటలు. 400 చిత్రములు. వెలరు. 8-0-0 పోస్టేజి ప్రత్యేకము.

విశాలాంధ్ర పబ్లిషర్స,
ర, మాస్రీస్ రోడ్, రాయపేట, మదరాసు.



మృత్యుకారణం
మొరటు ఆయుధ ప్రయోగం...

ఆయుధపు పోటే దవ్వాలు వగయిరాలు యెక్కడా చెడకుండా వాపసుచేయడము చాలా ముఖ్యమైన విషయం. ఇదుగు పోసే వాటి మూతలను దురలను ఎరీ. సుత్తి ప్రయోగంలో బలాత్కారంగా తెరవినందువల్ల పీపాలు తిరిగా ఉపయోగింప వీలులేనంతగా పాడై కూర్చున్నవి.

తిగుసుకొని పోయినమూతను తెరవులో కొంత వోపిక, జాగ్రత చూపడము యుద్ధ యత్నానికి సహకారము చేయడమే కాతుంది. పెట్రోలియం సరఫరా దేశంయొక్క పారిశ్రామిక జీవనానికి యెంత ముఖ్యమో, విజయవంతముగా యుద్ధం సాగించడానికి కూడా అంత ముఖ్యం. ఆ పెట్రోలియం సరఫరా పీపాలు వగయిరాలు చాలా ముఖ్యము.

చమురు పీపాలు చాలాతక్కువ
వాటిని జాగ్రతగా చూడండి

కాళీలను అతిశుభ్రముగా వాపసు చేయండి

బర్మా-షెల్ ప్రకటన

BSGK-60TC.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి

విజయ సింధూరము

మంచి బలమును కలుగజేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసి, ఏలూరు.

నవయౌవనము

ధాతుపుష్టికి, శుక్రవృద్ధికి రమణవిలాసినియు క్షయస్తైర్యమందు వీర్యమును వృద్ధిపరచి ఎల్లకాలమును దాంపత్యజీవనమున ఆనందము కలిగించును. డబ్బా రు 1 మధ్యమంబరి ఫార్సి, 184 వైద్యశాల, మద్రాసు శాఖలు:—దేవలక్ష్మి అండు కో. కాకినాడ:—లక్ష్మీనారాయణ అండ్ కో, మెయినరోడ్డు. పాలకొల్లు.—రాంజీ ట్రేడింగు కంపనీ. తాడికొండ.—నేటివు డాక్టరు పాపయ్యగారు. భీమవరము—తలవర్తి నారాయణమూర్తి & సన్సు, తిరువలి—త్రివిధ హెడ్ఆఫీసు, గాంధిరోడ్డు. ఉరవకొండ—గట్టు నారాయణప్ప అండ్ సన్సు

పుష్టిగల ఆహారం
అమరినా లేకున్నా,
మిమ్ము బలాఢ్యులనుగా చేసే
అమృత



జీవితాంతమూ అమరుతుంది
అమృత పుష్టినిచ్చే బలవర్ధకౌషధము

★ కేసరి కుటీరం లిమిటెడ్, మదరాసు ★

ఫోన్: 31449. Grams: 'Goelfriend'

తగిన వ్యాపారమా?

సుప్రసిద్ధమయిన పురాతన సంస్థ యగు
గోయెల్ బ్రదర్సు అండ్ కో, లిమిటెడ్.,
నవ్ సారి ఛేంబర్సు, ఫోర్టు, బొంబాయి,
వారిని సంప్రదింపుడు.

రెడీ అండ్ ఫార్వర్డ్: మూంది, వెండి బంగారం, మిరియాలు (Black-Pepper) వగైరాల డీలర్లు.

బొంబాయి వ్యాపారపు డెయిలీ రిపోర్టు, వ్యాపారవరతులు తెప్పించుకొనుడు.

ఆనందమయి జీవితము

"ఇది మంచి బలమును ఇరువురకును వృద్ధిచేయును"

ఈశ్వర్స్ "రత్నపురుష"
ఈశ్వర ఫార్మసీ, మద్రాసు

పసుపుమరి కన్నయ్యశెట్టి అండ్ సన్. టెలిగ్రామ్. 4025. శంతివిలాసం GOLDWORKS.



సీమ కమలములు సవరం బంగారు ఆభరణములు సీమపెంటి సామానులు ...

మదరాసు

ఆంధ్రపత్రిక

ఓరు లేయవి యొనరించిన, నరవర! యప్రియము తన మనంబున కగు దా, నొరులకు నవి సేయకునికి, పరాయణము పరమధర్మ పథముల కెల్లన్.
(మహాభారతము)

1943-వసం॥ డిసెంబరు నెల 5-వ తేదీ
ఆదివారము

యుద్ధగతి

ఏదోవిధంగా సంధి కుదుర్చుకొని సంగ్రామమునుండి బయటపడుటకు నాజీనాయకులు మధ్యవర్తులకొరకు పరుగులెత్తుచుండిరను వదంతు లొకవైపునా, చర్చిలు రూజ్వెల్టు, చాంగ్ కైషేక్, స్టాలిన్ సేనానుల సమావేశమును గురించిన వదంతులు మరియొకవైపునా ఈవారం అన్నిదేశాలలోనూ కలుగచేసిన సంచలనం ఇంతింతగాదు. సుప్రసిద్ధ జర్మను రాజ్యతంత్రజ్ఞుడును, టర్కీయందలి జర్మను రాయబారియు అగు వాన్ పేపెన్, 'వెటికాన్'కు జరిపి పోపుతో సంభాషించుట, పోపుయుద్ధవిరామం కొరకూ, న్యాయమైనట్టియు, ధర్మమైనట్టియు సంధికొరకు విజ్ఞప్తిగావించుట జర్మను సంధిప్రయత్నాలకు నిదర్శనంగా పలువురు భావిస్తున్నారు. కాని వివిధ రంగాలలో జర్మను యుద్ధయంత్రం ప్రదర్శిస్తున్న శక్తిని చూస్తే జర్మనుల కొరోపింపబడుచున్న ఆతురతను కొంతవరకు సందేహింపవలసి వుంటుంది. ఇక మిత్రనాయకుల సమావేశ నిర్ణయాలను గురించి వీనిలో కెయిరోలో చర్చిలు, రూజ్వెల్టు, చాంగ్ కైషేక్ సేనానుల సమావేశ నిర్ణయములను సంగ్రహముగ ప్రకటించిరి. కాని స్టాలిన్, రూజ్వెల్టు, చర్చిలు ప్రభృతులు టెహరాన్ నగరమున సాగించిన మంతనములు మాత్ర మింకను కడు రహస్యములుగనే యుంచబడుటచే, వానినిగురించి ఇంకను పలు విధములగు ఊహాపోహలు చెలరేగుచునేయున్నవి. ఈ రాజ్యతంత్ర ప్రసంగముల పెనుగాలి యందు, వివిధరంగముల యందలి యుద్ధగమనము, ప్రపంచదృష్టి సంతగ నాకర్షించుటలేదు.

అష్టమదళ సంరంభము

కాని ఇంగుకు యుద్ధరంగముల యందు గొప్ప మార్పు లెవ్వియు ఈవారము సంభవింపకపోవుటగూడ కొంతవరకు కారణమని చెప్పవలెను. ఇటలీయందు తూర్పుభాగమున పురోగమించుచున్న అష్టమ సైన్యము, గతవారమే సాంగ్రోనదిని ఉత్తరమున బలమగు స్థావరము నేర్పరుచుకొనినది. అచట బ్రహ్మాండమగు టాంకునిమానదళముల కేంద్రీకరించి, జర్మను సేనల నొక్కమూలగ పెస్కారానదివంకను వెనుకకు గొట్టుటకు మాంటుగోమరీ సేనాని ఉద్దేశించెను. కాని వారమంతయు ఇరుపక్షములకు అత్యంత భీకరమగు పోరాటములు జరుగుచున్నను అష్టమదళము సాంగ్రోనదినుండి ఒక ప్రదేశమున 12 మైళ్లకంటె ఎక్కువ ముందునకు నడువజాలనపోయెను. మరికొన్ని ఇతర ప్రదేశములయందు అయిదు మైళ్లమాత్రమే పురోగమించెను. పశ్చిమరంగమున బ్రిటిషు అమెరికను సేనలు, కాపువా రోమువార్గమున, జర్మనుపంక్తుల భేదించుటకు భీకరముగ తలపడుచున్నవి. ఇచటగూడ మిత్రసేనలు కొంతదిమైళ్లకంటె ముందునకు పోచ్చుకొనినట్లు కనుపించదు. దీనినిబట్టి, జపాను సముద్రపోరాటములలో దిగి తన నౌకాదళమును నష్టములపాల్పరుచుటకంటె, మరికొంతకాలమువరకు పసిఫిక్ దీవులలో క్రమముగ వెనుకకు ఉపసంహరించుకొనుటకే నిశ్చయించుకొనెనని తలంపవలసియున్నది. ఒకటొకటిగా నీదీవుల నాక్రమించుటకు మిత్రబలములకు చాలకాలము పట్టును. అపుడైనను, వేలకొలదిగ నున్న ఈ దీవుల నన్నిటిని పూర్తిగ రక్షించుకొనుటకు అపారమగు బలములు కావలసి యుండును. ఇది ఎంత బలసంపన్నమగు జాతికైననుకష్టసాధ్యము. ఆవిధముగ శత్రువు నలయించి దెబ్బతీయవలెనని జపాను సైనికనాయకుల వ్యూహమై యుండును.

కెయిరో సమావేశము

రూజ్వెల్టు, చర్చిలు, స్టాలిను, చాంగ్ సేనానులు కెయిరోయం దీవారం సమావేశమై గావించుకొనిన నిర్ణయములగురించి మిత్రనాయకులు గావించిన ప్రకటనయందు, జపాను బేషరతుగా లొంగిపోవలెననియు ఇన్ని వత్సరములు జపానుచే ఆక్రమింపబడిన దేశములన్నిటిని తిరిగి లాగుకొనెదమనియు, మాత్రమే ప్రకటించిరి. ఇది కాసాబ్లాంకాయందు రూజ్వెల్టు, చర్చిలులు సమావేశమై గావించుకొనిన నిర్ణయములయందే గలదు. దానికి చాంగ్ సేనానియొక్క సంతకము గూడ చేర్చబడెననుట తప్ప కెయిరో ప్రకటనయందు కొత్తఅంశ మెద్దియును లేదు. ముందు ఐరోపాలో యుద్ధమును ముగించవలెననియు, తరువాతనే తమబలములు జపానుపై కేంద్రీకరించెద మనియు మిత్రనాయకు లీ ప్రకటనయందు దెలిపిరి. అందుచే, బ్రిటిషు-అమెరికను సైనికనాయకులిదివరకు నిర్ణయించుకొనిన యుద్ధవ్యూహమే ఆసియారంగమునందు ప్రస్తుతము అమలుజరుగును గాని, ఈసమావేశమువలన కొత్తగ నెక్కువ మార్పులు జరుగునని తలంపనక్కర లేదు.

రష్యా మిత్రత్రయం

టెహరాన్‌నందు జరిగిన స్టాలిను, చర్చిలు, నిర్ణయముల గురించి ఇంకను ఎట్టి ప్రకటనయు వెలువడలేదు. కాని మాస్కోలో మిత్రవిదేశాంగమంత్రుల సమావేశమున జరిగిన వానికంటె భిన్నమగు, గొప్ప నిర్ణయము లెవ్వియు నీ సమావేశమున జరిగియుండవు. కాని ఈ సమావేశమురూజ్వెల్టుల సమావేశమునకు చాంగ్ కైసేనాని హాజరుగాకపోవుట విచిత్రముగ గన్పించుననుటకు సందియములేదు. అయినను దీనినిబట్టి చైనా, రష్యా, బ్రిటను, అమెరికాలకు ఏకీభావము లేదని తలంపరాదు. సోవియటు రష్యా జపానుతో గావించుకొనిన మైత్రి ఒడంబడిక ఇంకను రెండువత్సరములవర కమలునందుండును. దానిని చెడగొట్టుకొనుటకు రష్యా ఇపుడు సిద్ధముగ లేదు. అందుచే, జపానుతో యుద్ధమును గురించి రూజ్వెల్టు, చర్చిలులు చర్చించు సమావేశములకు స్టాలిను సేనానిహాజరగుటభావ్యముగ తలంచియుండడు. చాంగ్, స్టాలిను, రూజ్వెల్టు, చర్చిలు లు నల్గురు నొక్కచోటగాక, వేర్వేరుగా సమావేశమగుట కింతకంటె ఎక్కువ కారణముండదు.

హైద్రాబాదు తెలుగుపరిషత్తు

బెజవాడ, డిసెంబరు 4:—

కాశీవిశ్వవిద్యాలయ పుహాధ్యక్షులు సర్. ఎస్. రాధాకృష్ణ పండితులు డిసెంబరు 14 వ తేదీన తెలుగు పరిషత్తు సందర్భమున హైద్రాబాదు రానున్నారు. నవాబ్ మెహదీయార్ జంగ్‌గా రధ్యక్షత వహిస్తారు. తెలుగు విద్వాంసులు చాలామంది హాజరవుతారు.

ఖట్టల వ్యాపారం సర్కారు అజమాయిషీ

మిల్లులో తయారైన మొత్తం సరుకులో నూటికి 60 వంతు సర్కారువారికి

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, డిసెంబరు 4:—

ఈ దేశంలో మిల్లులందుతయారైన బట్టల సరకులో నూటికి 60 వంతు సర్కారువారు తమప్రయోజనములకై తీసికొనుచున్నారు. ఇక మిగిలిన నూటికి 40 వంతు మాత్రమే ప్రజావినియోగార్థము అమ్మవచ్చును. సర్కారువారికి సప్లయి చేయబడే సరకువివరములో గవర్నమెంటువారు తగినంత బందోబస్తుగా తనిఖీ అజమాయిషీలు ఏర్పాటు చేశారు కాని ప్రజావినియోగార్థం ప్రత్యేకింపబడిన నూటికి 40 వంతు సడ్డల వివరములో గవర్నమెంటువారు తనిఖీ బందోబస్తులు చేయలేదు. ముతక నూలుసడ్డలలో కొన్ని నిడుపుగల సడ్డలు సమృద్ధిగా వర్తకులకు సప్లయి అగుటలేదు. వాటికి గిరాకీ ఎక్కువగనున్నది. అట్టి రకాల సరకులలో మిల్లు ఆసాములు ఎక్కువలాభాలు గడించుటకు అవకాశం లభిస్తోంది. ఆయా సరకులకు గవర్నమెంటువారు గరిష్ఠప్రమాణమైన ధరలను నిర్ణయించినమాట వాస్తవమే. ఆ ధరలప్రకారంగా అయితే, మిల్లు ఆసాములకు కొంత లాభం కూడా మిగులుతుంది. కాని అంతకంటె ఎక్కువలాభం వారు పొందుటకు వీలుగా గిరాకీ సరకులను సప్లయి చేస్తున్నారు. కాబట్టి యిటువంటి అక్రమవ్యాపారం జరుగకుండా కట్టుబాట్టు చేయుటకు ఏదో ఒక విధమైన పైతనిఖీ అజమాయిషీ గవర్నమెంటు ఏర్పాటు చేయదలచియున్నారు.

జలపాత విద్యుత్పరిశోధనాలయం

పూనాలో స్థిరమైన ఏర్పాట్లు

ఢిల్లీ, డిసెంబరు 4:—

భారతదేశములోని ప్రవాహజలధారలవివరములో ఇండియాగవర్నమెంటువారు సలహాలను యిస్తూఉండుటకొరకై ఒక ఇంజనీరును కొత్తగా ఏర్పాటుచేశారు.

జలపాత విద్యుత్పత్తివివరములో లోనానగరం కోక పరిశోధనాధికారి చాలాకాలము క్రిందటనే ఏర్పాటుచేయబడియున్నది. ఈప్రతిష్ఠాపన చాలా ఉపయోగకరంగా పనిచేస్తూఉన్నది. 1938 సం. లో బొంబాయిగవర్నమెంటువారికి లోబడియున్న యీ సంస్థాపనను ఇండియాగవర్నమెంటువారు తమ ఆధీనంలోనికి తీసికొన్నారు. అప్పటినుంచి ఇది చాలా లెంపారకి సంస్థగానే పనిచేస్తూంది. ఇప్పుడు దీనిని పర్మనెంటు సంస్థగా చేశారు. ఆయా నదీ ప్రవాహముల స్వభావలక్షణములను గూర్చియు వంతెనలను కాపాడుటవివరములనూ యీ పరిశోధనాసంస్థ పరిశీలిస్తూ ఉంటుంది.

ఆంధ్రమహాసభ స్థాయిసంఘసమావేశం

సర్ విజయాగారి ప్రకటన

కాశి, డిసెంబరు 4:—

కాశినుంచి ఆంధ్రమహాసభాధ్యక్షులైన మహారాజకుమార్ సర్ విజయాగారు యీ క్రిందిరీతిగా తంతివార్త పంపిరి.

ఆంధ్రమహాసభ వర్కింగుకమిటీ ఎప్పుడు సమావేశమగునన నేవివరమై కొంతమందికి సందేహములు కలుగుచున్నట్లుగా కన్పించింది. అందుకొరకై ఆంధ్రమహాసభి వర్కింగుకమిటీ ఈ డిసెంబరునెల 12 తేదీ ఆదివారంనాడు మద్రాసులో రాయపేటయందున్న "వుండ్లాండ్స్" భవనములో సమావేశమగునని తెలియజేస్తున్నాను. డిసెంబరు 19 తేదీ ఆదివారంనాడు ఆంధ్రమహాసభ స్థాయిసంఘము చికాకోలులో సమావేశమగును.

చిత్తూరులో కల్లుపాటలు

చిత్తూరు, డిసెంబరు 4:—

జనవరి 1 వ తేదీన కల్లుపాకలు తెరవటానికి ప్రథమచర్యగ ఇవాళ చిత్తూరు తాలూకాకు రెవెన్యూ అధికారులు కల్లు అంగళ్లకు ఏలంపాటలు పాడారు. తాలూకాలోవున్న 50 దుకాణాలకు 406 పాటీదార్లు వచ్చారు. యుద్ధానికి పూర్వం వుండిన పాటలకు 100 కి 50 వంతులు పైగా పాట్టు వచ్చింది. ఒకదుకాణం 55 రూపాయలు మాత్రమే వచ్చింది తీన్ని. మద్యనిషేధానికి పూర్వం దీనికి రూ110/- వచ్చిందన్ని తిరిగి పాడమన్నారు.

బెజవాడ రోటరీక్లబ్బు

బెజవాడ, డిసెంబరు 4:—

గతవారంలో రోటరీక్లబ్బు ఆశయాలను గూర్చి డాక్టరు పి. రామారావుగారు వివరించారు. సానిక రోటరీక్లబ్బు అధ్యక్షుడిగ రోబేరియిన్ ఆర్మ్రంగారు, రా. బ. ఆలపాటి కుటుంబరావు ఉపాధ్యక్షులుగను, ఎం. ఎస్. శర్మగారు కార్యదర్శిగను ఎన్నుకోబడినారు.

కొరియా స్వాతంత్ర్యం చైనావైఖరి

డాక్టరుకూ ప్రకటన

లండన్, డిసెంబర్ 4:—

కెయిరో నిర్ణయాలకు సంబంధించి, ఆసియాలో నాయకత్వంసంగతి ప్రస్తావనకు రాగా డాక్టర్ వెలింగ్టన్‌కూ (చైనా రాయబారి) ఇలా ప్రకటించాడు.

"న్యాయకత్వముంటే ఏమిటీ అన్నది ప్రశ్న. చైనాకు సామ్రాజ్యత్వం లేదని చాంగ్-కై-షేక్ ఈ వరకే స్పష్టీకరించాడు. మంచూరియా, ఫార్మోసా ఇత్యాది చైనాకు న్యాయంగా చెందవలసినప్రాంతాలు తప్ప భిన్నమైనవాటిని చైనా కోరడంలేదు."

కొరియాసంగతి? అని పత్రికాప్రతినిధులు వేసిన ప్రశ్నకు ప్రత్యుత్తరంగా డాక్టర్‌కూ ఇలా వివరించాడు: "కొరియాను కొన్నాళ్ళవరకు ఎవరిసహాయమైనా తప్పని సరిగా అవసరం. కొరియాను జపాను ఆధీనం చేసుకోకముందు, అది చైనాకు చెందివుండినదే గనక అది తిరిగి చైనా పెత్తనం క్రిందకు రావడమే సమంజసమని నాకలంపు పెత్తనం అంటే సోదరులలో చిన్నవాడికి పెద్దవాడు సహాయంచేసే విజ్ఞానిక, ఆధ్యాత్మిక సంబంధమనను అభిప్రాయం. ఇతరులతోబాటు చైనాకూడా కొరియాకు సహాయం చేయడానికి సిద్ధంగా వున్నది."

యుగోస్లావియాలో కొత్త ప్రభుత్వం

మైహాలోవిచ్ - టీటో అభిప్రాయభేదాలు

లండన్, డిసెంబర్ 4:—

యుగోస్లావియా గొరిల్లా నాయకుడు టీటో అధ్వర్యాన కొత్తప్రభుత్వం ఒకటి ఏర్పడిందని స్వతంత్ర యుగోస్లావియా రేడియోలో ప్రకటించారు. మైహాలో విచ్, ప్రస్తుతం ప్రవాసంలోని యుగోస్లావియా ప్రభుత్వం అంటే సరిపడక గొరిల్లా దళాలు ఈ విధంగా చేసినవని తెలుస్తున్నది. ఇందువల్ల యుగోస్లావియా మిత్రరాజ్యాలకుబహు సంకటంగా వున్నది.

పోర్చుగల్‌లో రిబ్బెన్‌ట్రాప్?

లిస్బన్, డిసెంబరు 4:—

లిస్బన్ నగరంలో శాంతిసూచనల వదంతులు, కింవదంతులు ప్రబలియున్నవి. గత పక్షంరోజులలో జర్మనీమంత్రి రిబ్బెన్‌ట్రాప్ లిస్బన్‌లో కనుపించాడని చాలమంది అంటున్నారు.

సాంకేతిక ప్రవీణులకు బెవిన్‌మంత్రి సలహా

లండను, డిసెంబరు 4:—

భారత సాంకేతిక ప్రవీణులు ఏవిధపట్టునకు సర్టిఫికెట్లు నిచ్చును బ్రిటిషుకార్మికమంత్రి ఎర్నెస్టు బెవిన్‌గా రివాళ ఇల్లా చెప్పారు:— భారతదేశంలోని జనాభాతో పోల్చిచూస్తే ఈ తర్ఫీదునొందినవారిసంఖ్య చాలా తక్కువైనది. మధ్యస్థరాసముద్రము పూర్తిగ కంటకరహితమయ్యేవరకు ఇండియానుంచి శిక్షణ నివ్వటానికి మనుష్యులను రప్పించటానికి చాలా ఇబ్బందులున్నవి. బ్రిటిషుప్రజలకు మీవలెనే ఎవరికైనా పెత్తనం చలాయిద్దామనే ఇచ్చలేదు. మారక్షణలో మీవారితో మీరు కలసిమెలసి తిరిగినట్లే ఇక్కడ మీ పునికి ఇరుదేశాలన్నీ హాన్ని పెంపొందించటానికి తోడ్పడుతుం దనుకుంటాను. మీరు అనుకున్నంత చెడ్డవాళ్లంగామని మీరు ఇప్పుడు తెలుసుకోగలిగి వుంటారు. భారతదేశానికి మరలిపోయాక ప్రపంచంలోని మహత్తర ప్రజలను అర్థంచేసుకోవలసిన భారం మీపైన వుంది.

హైకమిషనరు సర్ రంగనాథన్‌గారు సాంకేతికప్రవీణులు ఇంటికి తిరిగివెళ్లేవరికి బ్రిటిషుకార్మికుల శిక్షణను, మంచిగుణములను అలవరుచుకొంటారని ఆశిస్తున్నామన్నారు.

జనరల్ స్మట్స్ ప్రసంగం

ఫ్రెంచివారి ఆగ్రహం

ఆల్జీర్స్, డిసెంబర్ 3:—

"ఫ్రెంచి రాజ్యపతనం" పై జనరల్ స్మట్స్ చేసిన ప్రసంగానికి ఆగ్రహించి ఫ్రెంచి విమోచనసంఘ కార్యాలయాధికారి ఇలా అన్నాడు: "స్మట్సుకు ఫ్రాన్సు సంగతి బాగా తెలియదు. ఆల్జీర్స్‌లో ఏర్పడివున్న నాల్గవ ఫ్రెంచి ప్రజాస్వామిక ప్రభుత్వమే భవిష్యత్ ఫ్రెంచి ప్రభుత్వం కాగలదు."

టర్కీ, అమెరికా అధ్యక్ష సమావేశం

జర్మను వార్త

బెర్లిన్, డిసెంబరు 5:—

'రూజ్వెల్టు అర్యకుని కలుసుకొనుటకై టర్కీ అధ్యక్షుడు ఇస్మెయిలు ఇనెనూ కెయిరోకు వెళ్లినట్లు' అంకారా వార్త అని జర్మను న్యూస్ ఏజన్సీ నిన్నటి రాత్రి ప్రకటించెను.

చర్చిల్, రూజ్వెల్టు, స్టాలిన్ సమావేశం

బాల్కనురంగం ప్రారంభమా?

మాస్కో, డిసెంబర్ 4:—

టెహరాన్‌లో స్టాలిన్ చర్చిల్, రూజ్‌వెల్టు కొన్నిదినములక్రిందట కలుసుకుని సంప్రదించుకున్నారని మాస్కో రేడియోలో నేడు ప్రకటించారు. ఆ చర్చల ఫలితంగా జరిగిన నిర్ణయములు వెల్లడిచేయబడునట. జర్మన్ నెదిరించి యుద్ధం సాగించడం, తదితరమైన అనేక రాజకీయ సమస్యలు చర్చించబడినవట.

మాస్కోలోని బ్రిటిష్, అమెరికను రాయబారులు టెహరాన్ సమావేశంలో పాల్గొనడంతోసమని ఒక పక్షంరోజులక్రిందట మాస్కో విడిచి వెళ్ళినారని బ్రిటిష్ రాయబార కార్యాలయోద్యోగియు ఒక పెద్దమనిషి ఈవేళ వెల్లడిచేశాడు. బ్రిటిష్, అమెరికను మిలిటరీ రాయబారసంఘముల అధ్యక్షులు సైకం వీరివెంట టెహరాన్ వెళ్ళినారని తెలుస్తున్నది. మాస్కో చర్చల అనంతరం ఇంతవేగం టెహరాన్‌లో ఈ సంప్రదింపులు జరగడం సోవియట్ రాజ్య ప్రజలకు చాల సంతృప్తిని కలిగించింది.

మాస్కో రేడియో ప్రకటనను నేడు జర్మను వార్తాసంస్థ తన ప్రకటనలో ఉదహరించింది. అంతేకుమించి వ్యాఖ్య ఏమీ చేయలేదు.

బాల్కన్‌రంగప్రారంభం?

కెయిరో సంప్రదింపులలో బాల్కన్ రాజ్యాలలో యుద్ధరంగాన్ని ఆరంభించే సందర్భమై ముస్లిము పెద్దలు చర్చించుచున్నారని టర్కీ ఖండాంతర ప్రచారపు రేడియోలో ప్రకటించారు.

'రష్యా ముందు ప్రకటించేసిందే?'

వాషింగ్‌టన్, డిసెంబరు 4:—

టెహరాన్ సంప్రదింపులను గూర్చి మాస్కో రేడియోద్వారా జరిగిన ప్రకటన అమెరికా ప్రభుత్వ ప్రచారకశాఖవారికి ఆశ్చర్యం కలిగించింది. "రష్యా ముందు ప్రకటించేసిందే" అని వారు ఆందోళనపడుచున్నారు. సంప్రదింపుల వార్తలు ఫలానా రోజున ప్రకటించవలెనని నిర్ణయించుకున్నప్పటికీ, ఆరోజు రాకుండగానే ముందుగా రష్యా ప్రకటించడం జరిగిందేమో తెలుసుకుని తెల్పవలసిందని ఎల్మర్ డేవిస్ విదేశాంగకార్యాలయానికి వ్రాసి పంపినాడు.

మాస్కో నిర్ణయముల ప్రకటన విషయమై ఇటువంటి చిక్కు రాలేదనీ, ఇకముందు చేయగలిగినదేదో శ్రద్ధవహింపబడుననీ ఎల్మర్ డేవిస్ ప్రకటించాడు.

చర్చిల్ వెంట ఈడెన్

లండన్, డిసెంబరు 4—

టెహరాన్ సంప్రతింపులకు చర్చిల్ ప్రధాని వెంట ఈడెన్, స్టాలిన్ వెంట మాలటోవ్ గారు వెళ్లిరని ఇక్కడ అనుకుంటున్నారు.

టెహరాన్ సంప్రదింపులు ప్రకటించబడునని మాస్కో రేడియోలో అన్నప్పటికీ సంప్రదింపుల వివరములు వెల్లడి కావని ఇక్కడి విషయజ్ఞుల భావన. రష్యా, బ్రిటను, అమెరికాలు కలిసి జర్మనీపై ఏకంగా తీయనున్న దెబ్బ విషయమై సూచన లేమీ శత్రువుకు తెలిసేటట్లు చేయరని అంటున్నారు. క్రిస్మస్‌లోగా కామన్సుసభలో ఈడెన్ మంత్రి సంప్రదింపుల విషయం కొంత ముచ్చటించవచ్చునని తెలుస్తున్నది.

అసెంబ్లీకి ప్రజాప్రాతినిధ్యం లేదా?

లండనులో ఒక ప్రముఖుని ఉపన్యాసం

లండను, డిసెంబరు 3:—

బ్రిటనుకు భారత దేశం పక్షాన ఉపన్యసించడానికి ప్రభుత్వంచే పంపబడిన భోలే అనే పెద్దమనిషి నేడు రేడియో ప్రసంగవశంగా ఇలా అన్నాడు:—

"ప్రభుత్వం ఖండాంతరాలకు ప్రచారకులను పంపడం అసెంబ్లీకి (భారతదేశ కేంద్ర శాసన సభకు) అంగీకారం కాదంటున్నారు కాని అసెంబ్లీకి నేడు ప్రాతినిధ్యం లేదు. ఎనిమిదేండ్లనాడు అందలి సభ్యులను ఎన్నుకున్నారు. దేశంలోని రెండు పెద్ద పార్టీలు యుద్ధసన్నాహవ్యతిరేక వైఖరి గలిగి వుండుటవలన ఉభయపక్షప్రతినిధులు కలుసుకొని అసెంబ్లీలో ప్రచారకులను ఖండాంతరం పంపించకూడదని తీర్మానించారు. అందులో ఆశ్చర్యం లేదు."

జాతీయప్రభుత్వంలో యుద్ధసన్నాహం ఇప్పటికన్న చక్కగా జరుగుతుందా? అని అడిగినప్రశ్నకు ప్రత్యుత్తర మిస్తూ "ఏమో" అని భోలే పహారీ సర్ గయాసుద్దీన్ సమాధానం చెప్పినాడు.

ఖండాంతరాలలో భారతయుద్ధసన్నాహ ప్రచారానికి ప్రభుత్వం పంపిన ప్రతినిధుల సంఘానికి పెద్దమను ఆర్. యస్. శర్మగారు ఇండియామంత్రిని సందర్శించారని తెలుస్తున్నది.

కలకత్తాలో 27 మరణాలు

కలకత్తా, డిసెంబరు 4:—

నిన్న కలకత్తా నగరంలో 27 గురు తుపాకీధార్లు మరణించారు. 35 గుర్రి బయటకు బంపారు.

వైట్ రష్యాలో రష్యన్ల నిశ్చయం

మాస్కో, డిసెంబరు 4:—

వైట్‌రష్యాలో జర్మను పురుగులేకుండా చెయ్యటానికి రష్యనుసేన చాలా పట్టుదలతో దాడిసాగిస్తోంది అని మాస్కో రేడియో చెప్పింది.

జూలిన్‌కు తూర్పుగ జర్మనుల నిరోధశక్తి శిథిలమౌతోంది. జర్మనుశ్రేణులతో రష్యనుసేన తీవ్రంగా తలపడుతోంది. రోగచెస్‌నుంచి రొకొసోవస్కీసేన పది పరుకొండుమైళ్ల దూరాన మాత్రమే వుంది.

విటెబెస్క్ నుద్దేశించి రష్యన్లు నాల్గు రోజులుగ దెబ్బతీస్తున్నారని జర్మను వార్తలు చెబుతున్నాయి. స్మాలెంస్కు నుంచి పోయే పెద్దరస్తావైపు రష్యనులు పురోగమించడానికి కృషిచేస్తున్నారు.

జ్నమెంకాకు ఇప్పటికు పెద్ద ముప్పు ఏర్పడింది. కర్చి ద్వీపకల్పంలో తీవ్రమైన పోరాటంసాగుతోంది. క్రిమెంచెంస్కుకు పశ్చిమానవున్న మూలాల్లోనుంచి పశ్చిమంగా రష్యనుసేనలు సాగుచున్నవి.

డా॥ రాజేంద్ర ప్రసాద్ పుట్టిన పండుగ

పాట్నాలో 30 మంది అరెస్టు

పాట్నా, డిసెంబరు 4:—

డా॥ రాజేంద్ర ప్రసాద్ 59 వ జన్మదినోత్సవ సందర్భాన ఇవ్వటి గొప్ప బహిరంగ సభ జరిగింది. ఖాన్ బహదూర్ ఎస్. ఎం. హఫీజుగారు అధ్యక్షత వహించారు. పెక్కుమంది ప్రసాద్‌గారి సుగుణజాల నుగ్గడిస్తూ మాట్లాడినారు.

ఈ సందర్భంలో లైసెన్సు లేకుండా పూలేగింపులు జరిపినందుకు, యుద్ధవ్యతిరేక నినాదాలు చేసినందుకు 30 మందిని పోలీసులు అరెస్టు చేశారు. అందు ఇద్దరు స్త్రీలు వున్నారు.

బెజవాడలో ఏడు యువకుల అరెస్టు

బెజవాడ, డిసెంబరు 4:—

బాంబులు తయారు చేస్తూవున్నారని, ఇవట పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గారు రాంపిల్ల సూర్యనారాయణ, బడిపిన మండయ్య, పోతిన వెంకన్న గారలను అరెస్టుచేసినారు. ఈ విషయమై సమగ్రా తెలియంగానే పై ముగ్గురి ఇళ్లను, సుబ్బరాయశర్మ కిలారు వెంకటేశ్వరరావు మరికొందరి ఇళ్లను సెర్చిచేసినారని తెలియుచున్నది. బడిపిన మండయ్యగారి వద్ద లైసెన్సు లేని పిస్టలున్నూ, రాంపిల్ల సూర్యనారాయణగారి వద్ద బాంబుల తయారుచేయు వస్తువులున్నూ, మరొకచోట పాతరవేయబడి రెండు పెద్ద బాంబులున్నూ, మూడు సిగరెట్టు కేసు బాంబులున్నూ, నాల్గు నిప్పుపెట్టెల బాంబులు, ఒకనాటు పిస్టలు, 15 తోటాలూ దొరికినవనియు తెలియుచున్నది.

ఆంధ్రమహాసభ కార్యవర్గ సమావేశం

మద్రాసు, డిసెంబరు 5:—

ఆంధ్రమహాసభ కార్యవర్గము రాయపేటయందున్న 'వుడ్‌లాండ్సు' హోటలుయందు డిసెంబరు 12 వ తేదీ సమావేశము కానున్నది. సర్ విజయాగారు అధ్యక్షత వహించెదరు. డిసెంబరు 13 వ తేదీన మద్రాసు గవర్నరుగారి వద్దకు సర్ విజయాగారి, అధ్వర్యము క్రింద బి. రామచంద్రారెడ్డిగారు, గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు బళ్లారి సభల తీర్మానములగూర్చి వివరించుటకు రాయబారము వెడలనున్నారని యాధికారిగా తెలియుచున్నది.

చిన్నతాలూకాదార్ల హక్కులు

అమ్రోరు, డిసెంబరు 2:—

చిన్నతాలూకాలను కలిపివేయ్యటాన్ని సవాలుచేస్తూ వచ్చిన దరఖాస్తులను స్పెషల్ బెంచివారు ఎన్. డబ్ల్యు. షాన్, జాఫీస్, జుడిషియల్ కమిషనర్లు కవిస్వాన్, రాయ్‌బహదూర్ వర్మగారలు విచారించారు. ఇద్దరు చిన్నతాలూకాదారులు ఈదరఖాస్తులు వేశారు.

సర్ చిమన్‌లాల్ సెటల్వాడ్‌గారు వరఖాస్తుదారుల తరఫున వాదిస్తున్నారు. డిసెంబరు 6 వ తేదీన తీర్పుజరుగుతుంది.

పంతులమ్మ

సారథిపిక్చర్స్‌వారి పాంచక చిత్రం పంతులమ్మ పత్రికా ప్రతినిధుల కోసం న్యూటోన్ స్టుడియోలో ప్రదర్శించారు. శ్రీమతి లక్ష్మీరాజ్యం, శ్రీ ఉమామహేశ్వరరావు, సీతాపతి, లింగమూర్తి, కుంపట్ల సుబ్బారావుగారలు, ప్రధాన భూమికలు నిర్వహించినారు. రామబ్రహ్మంగారు డైరెక్టుచేసినారు. రేపు ఆంధ్రదేశంలో కొన్ని కేంద్రాలలో విడుదలవుతుంది.

వాహినీ పిక్చర్స్ వారి "స్వర్ణ సీమ" ప్రారంభోత్సవం న్యూటోన్‌లో 2 వ తేదీ జరిగింది.

రిక్షావాలా అరెస్టు

పాట్నా, డిసెంబరు 4:—

ఇక్కడ ఒక రిక్షావాలావద్ద 100 మార్కులు (జర్మను వాణిజ్యులు) వున్నందున పోలీసులు అరెస్టు చేశారు. వాడి దగ్గర కొంగ్రాలోలుకూడా తరువాత పొరికిన్నై.

ఆంధ్రపత్రిక

ఆదివారం, డిసెంబరు 5, 1943

సంపాదకుడు: కొమర్రాజు వేంకటలక్ష్మణరావు

ఆంధ్రపత్రిక ఆఫీసు, మద్రాసు

చందాలు: సంవత్సరానికి రూ. 12-0-0, అర్ధసంవత్సరానికి రూ. 6-0-0, త్రైమాసికానికి రూ. 3-0-0, ఒకనెలకు రూ. 1-0-0

విదేశములకు: సంవత్సరానికి రూ. 20-0-0, అర్ధసంవత్సరానికి రూ. 10-0-0, త్రైమాసికానికి రూ. 5-0-0, ఒకనెలకు రూ. 2-0-0

ప్రకటనల రేటు: ఒకసారి ఒక అంగుళానికి రూ. 1-0-0, ఒప్పందపు రేటు: ఒక అంగుళానికి నెలకు రూ. 15-0-0, ఒక పేజీ నెలకు రూ. 300-0-0

ఫోను నెం. 4-5-6-7-8-9-10-11-12-13-14-15-16-17-18-19-20-21-22-23-24-25-26-27-28-29-30-31-32-33-34-35-36-37-38-39-40-41-42-43-44-45-46-47-48-49-50-51-52-53-54-55-56-57-58-59-60-61-62-63-64-65-66-67-68-69-70-71-72-73-74-75-76-77-78-79-80-81-82-83-84-85-86-87-88-89-90-91-92-93-94-95-96-97-98-99-100-101-102-103-104-105-106-107-108-109-110-111-112-113-114-115-116-117-118-119-120-121-122-123-124-125-126-127-128-129-130-131-132-133-134-135-136-137-138-139-140-141-142-143-144-145-146-147-148-149-150-151-152-153-154-155-156-157-158-159-160-161-162-163-164-165-166-167-168-169-170-171-172-173-174-175-176-177-178-179-180-181-182-183-184-185-186-187-188-189-190-191-192-193-194-195-196-197-198-199-200-201-202-203-204-205-206-207-208-209-210-211-212-213-214-215-216-217-218-219-220-221-222-223-224-225-226-227-228-229-230-231-232-233-234-235-236-237-238-239-240-241-242-243-244-245-246-247-248-249-250-251-252-253-254-255-256-257-258-259-260-261-262-263-264-265-266-267-268-269-270-271-272-273-274-275-276-277-278-279-280-281-282-283-284-285-286-287-288-289-290-291-292-293-294-295-296-297-298-299-300-301-302-303-304-305-306-307-308-309-310-311-312-313-314-315-316-317-318-319-320-321-322-323-324-325-326-327-328-329-330-331-332-333-334-335-336-337-338-339-340-341-342-343-344-345-346-347-348-349-350-351-352-353-354-355-356-357-358-359-360-361-362-363-364-365-366-367-368-369-370-371-372-373-374-375-376-377-378-379-380-381-382-383-384-385-386-387-388-389-390-391-392-393-394-395-396-397-398-399-400-401-402-403-404-405-406-407-408-409-410-411-412-413-414-415-416-417-418-419-420-421-422-423-424-425-426-427-428-429-430-431-432-433-434-435-436-437-438-439-440-441-442-443-444-445-446-447-448-449-450-451-452-453-454-455-456-457-458-459-460-461-462-463-464-465-466-467-468-469-470-471-472-473-474-475-476-477-478-479-480-481-482-483-484-485-486-487-488-489-490-491-492-493-494-495-496-497-498-499-500-501-502-503-504-505-506-507-508-509-510-511-512-513-514-515-516-517-518-519-520-521-522-523-524-525-526-527-528-529-530-531-532-533-534-535-536-537-538-539-540-541-542-543-544-545-546-547-548-549-550-551-552-553-554-555-556-557-558-559-560-561-562-563-564-565-566-567-568-569-570-571-572-573-574-575-576-577-578-579-580-581-582-583-584-585-586-587-588-589-590-591-592-593-594-595-596-597-598-599-600-601-602-603-604-605-606-607-608-609-610-611-612-613-614-615-616-617-618-619-620-621-622-623-624-625-626-627-628-629-630-631-632-633-634-635-636-637-638-639-640-641-

కీ॥ శే॥ రాఘవేంద్రరావు చిత్రపట ఆవిష్కరణ

చెన్నపురి ఆంధ్రమహాసభ భవనంలో డాక్టర్ జయకర్ జరిపినారు

డాక్టరు జయకర్

మద్రాస్, డిశంబరు 5:—

కీర్తికాయులైన డాక్టరు ఈడ్పుగంటి రాఘవేంద్రరావుగారి తైలచిత్రపట ఆవిష్కరణమును చెన్నపురి ఆంధ్రమహాసభా భవనమున రైట్ ఆనరబుల్ డాక్టరు యం. ఆర్. జయకరుగారు నేటిసాయంకాలం 5 గంటలకు జరిపినారు. సర్ ముత్తా వెంకటసుబ్బారావుగారు అధ్యక్షత వహించినారు. పురప్రముఖులు చాలామంది సమావేశమునకు హాజరైనారు. పలుప్రాంతములనుండి రాఘవేంద్రరావుగారి గుణగణములు స్తుతించుచు, రాఘవేంద్రరావుగారి స్మారకసంఘమునకు సందేశములు వచ్చినవి. వాటిని వేరొకచోట ప్రకటిస్తున్నాం.

తైలచిత్రపటమును సుప్రసిద్ధ ఆంధ్రచిత్రకారులైన చావలి నాగేశ్వరరావుగారు తయారుచేసినారు.

ప్రముఖుల ప్రశంసలు

చిత్రపట ఆవిష్కరణ సందర్భమున రాఘవేంద్రరావు స్మారకసంఘమునకు వచ్చిన సందేశములు

రాఘవేంద్రరావు మనస్మృతిపథంలో చిరంజీవి

—డాక్టరు జయకరు

గా పేర్కొనదగియున్నవి. మధ్యపరగణాలలోను బీరారులోను వారిపేరు చిరస్థాయిగా నుండగలదని చెప్పవచ్చును.

సర్ హెన్రీ ట్విన్హామ్,
బీరారు మధ్యపరగణాలు గవర్నరు.

వారిమరణము మనకు తీరని లోటు.

డా. రాఘవేంద్రరావుగారు గొప్పదీక్షాశక్తి ప్రభావంగల ప్రతిభాశాలి. వివేక సంపన్నుడు. దేశాభిమాన పూరితుడు. వారి మరణమువల్ల మన కెన్నటికిని తీరనిలోటు వాటిల్లినది.

డా. సర్ తేజబహదూర్ సప్రూ.

అసాధారణ స్వతంత్ర ప్రజ్ఞ సాహసములు కలవారు

పెక్కుపర్యాయములు నేను డా॥ రాఘవేంద్రరావుగారికి అతిథిగా నుంటిని. ఆయనకు ఊపిరిసలుపని వ్యవహారకార్యాలున్నప్పటికి నాకు కావలసిన సకలసౌకర్యాలు శ్రద్ధగా చూచేవారు. ఆయన కేవలం తన ప్రజ్ఞ సామర్థ్యంవల్లనే చాలా గొప్ప అధికారపదవిలోకి వచ్చారు. ఆపదవి వారికి గాలివాటంగా అదృష్టవశాత్తుగా లభించిందికాదు. వారు బీరారు మధ్యపరగణాల గవర్నరుగా నున్నప్పుడు వారిప్రజ్ఞాధారణం మొదలు వ్యవహారనిర్వహణం వరకు వారు స్వతంత్రభావాలు ధైర్యసాహసాలు చూపించారు. అతిసూక్ష్మగ్రాహియగుటవల్ల ఏవ్యవహారవిషయంలో నైనా మూలతత్వం తెలిసికొనేవారు. పైకి తియ్యని మాటలు చెప్పడంగాని, విపరీతమైన బాహ్యమర్యాదలు నటించడంగాని ఆయనసాధకం చెయ్యలేదు. కొంతికాలమైనతర్వాత ఆయన చివరిరోజులలో, దేశసేవకులైన వారిలో చాలామంది ఆయన యెడల మక్కువ తక్కువైన దన్నప్పుడు నాకు ఎంతమాత్రం ఆశ్చర్యం కలగలేదు. సహజసిద్ధమైన స్వతంత్రప్రతిభాశేషం ఉన్నటువంటివారికిని, ఇతరుల అభిప్రాయాలను భావాలను అరువుతెచ్చుకోవలసిన అగత్యం లేని వారికిని, అటువంటి లోకనిరాదరణ తటస్థించకతప్పదు. డాక్టరు రావుగారు మంచి అధికారప్రాబల్యపదవిలోనికి వచ్చి తమ జీవితానుభవసామర్థ్యమును లోకప్రసిద్ధంగా వినియోగింపగల్గుటకు పూర్వమే శీఘ్రముగా స్వర్గస్థులగుట సంభవించింది.

వి. యస్. శ్రీనివాసశాస్త్రి

సర్ ముత్తా వెంకటసుబ్బారావు

స్వార్థరహితుడైన దేశసేవకుడు

డా. రాఘవేంద్రరావుగారు నాకు చాలా గొప్పమిత్రులు. వారితో మైత్రి నాకు అత్యంతప్రీతికరమైనది. దేశభక్తుడును సజ్జనశ్రేష్ఠుడైన నామిత్రుని సంస్మరణార్థము యీ స్మారకచిహ్నా ప్రతిష్ఠానకమిటీవారు చేయుచున్న కృషిని నేను కడుంగడు కొనియాడుచున్నాను. స్వార్థరహితుడైన యీసత్పురుషుడు తన దేశవాసులకు తన దేశానికి చేసిన సేవ అనంతరపురుషాంతరములవారికి మార్గదర్శకమైయుండి ఆయన సంకల్పమును వారు కొనసాగించి నెరవేర్చునట్లుగా చేయుటకు ఆయన సంస్మరింపబడుగాక!

—హిజ్ ఎక్సెలెన్సీ నవాబ్,
ఆఫ్ చలాత్.

భీతిలేని దేశభక్తుడు

తనదేశానికి అమూల్యమైన సేవచేసినట్టియు, తన ప్రాణంపోయేవరకు తన మాతృభూమియొక్క క్షేమాభ్యుదయమునే చింతానిమగ్నుడైనట్టియు, భీతిలేని యీ దేశభక్తునియందు నింకను గౌరవముగల నేను రాజకీయ ప్రపంచంలో ఆయనతో సహచరుడనై పనిచేసిన నేను, ఆయనకు ఆప్తమిత్రుడనైన నేను, అల్పసామర్థ్యంతో కించిత్ప్రజ్ఞాసేవ చేయుచున్న నేను వారికి, ప్రశంసార్పణము చేయుచున్నాను.

—జమ్నాదాసు మెహతా.

గుండెనిబ్బరంగల కార్యదక్షుడు

దేశక్షేమాభివృద్ధికై కంకణబద్ధుడై గుండెనిబ్బరముగల సర్వజ్ఞమైన వ్యవహారపరిజ్ఞానంగల ప్రజ్ఞావంతుడనే అభిప్రాయం నాకు ఆయనయెడల కలిగింది. ఇండియాగవర్నమెంటు ప్రభుత్వకార్యవర్గములోని ఆయన సహచరులకు ఆయన స్వతంత్ర ప్రజ్ఞా విశేషముల పూర్తి గొప్ప గౌరవభావం కలిగింది. అటువంటిస్థితిలో ఆయన అకాలమరణము ఇండియా ప్రభుత్వ కార్యవర్గమునకు నిస్సంశయముగా గొప్ప నష్టమని చెప్పవలెను.

సర్ హెచ్. పి. మోదీ.

గౌరవాభిమానం గడించారు

కీ. శే. డా. ఈ. రాఘవేంద్రరావుగారికి నేను భక్తితాత్పర్యములతో యీప్రశస్తిపాదక్షిణ సమర్పించుకొనుచున్నాను. ఇంకా ఈ ప్రభుత్వ కార్యవర్గములో వారు నాకు సహచరులై యుండిరి. వారికి జాతీయాభిమాన భావములు కలవనే అభిప్రాయము నాకు కలదు. ఆయన యెడల అందరికి గౌరవాభిమానం ఏర్పడింది. ఆయన మరికొంతకాలం జీవించి యుండి యుండినట్లయితే ప్రజోపయోగకరమైన పనులు చాలా చేసియుండేవారు. కాని, వారికి అకాల మృత్యువాసన్నమై వారి జీవితమును ఇంతలో అంతమొందించినందుకే నేను చింతించుచున్నాను.

సర్ జోగేంద్రసింగు.

అచంచల దేశభక్తి అమోఘమైన ప్రజ్ఞావిశేషము

ఇండియాప్రభుత్వ కార్యవర్గంలో ప్రజారక్షణశాఖాసభ్యుడుగా నాకు పూర్వము వ్యవహరించియుండిన డా॥ రాఘవేంద్రరావుగారి యెడల నాకు గల నిర్దుష్టగౌరవభావమును మీకు నివేదించుకొనుచున్నాను. డా॥ రావుగారిని నేను చాలాసంవత్సరముల నుంచీ ఎరుగుదును. ఆయనకుగల అచంచల దేశభక్తియును, అమోఘ ప్రజ్ఞావిశేషము నన్ను ప్రతిభారతీయుడున్ను గ్రహించి గర్వింపదగినవై యున్నది. ఆయన వైస్రాయి కార్యవర్గములో తన సత్తా చూపించాడు. సయస్సు నిండకపూర్వమే అంతత్వరగా ఆయన మృత్యువాతబడుట గొప్ప దురదృష్టము.

సర్ జే. పి. శ్రీవత్సవ.

దివ్యమైన దేశభక్తుడు రాజ్యాంగధురంధరుడు

మధ్యపరగణాలలో చాలా సంవత్సరాలు నేను డా॥ రావుగారికి మిత్రుడనై వారితో కలిసిపనిచేశాను. వారి దేశభక్తి వారి విద్యా వివేకములు, వారి సద్గుణవిశేషములు, వారి రాజ్యాంగ వ్యవహారసామర్థ్యము నాకు అత్యంత గౌరవనీయములైనవి. అట్టి నా మిత్రుని సంస్మరణార్థమై కృషిచేయుచున్న కమిటీసభ్యులలో నేనుకూడా మనస్ఫూర్తిగా ఏకీభవించి బహిరంగముగా నాభక్తితాత్పర్యమును వెల్లడించుకొనుచున్నాను. వారి అకాలమరణమువల్ల భారతమాత తన పుత్రరత్నమును గోల్పోయినదని భావించుచున్నాను.

సి. డి. దేశ్‌ముఖ్

మనసుప్రసిద్ధ సోదర దేశీయుడు

మనసుప్రసిద్ధ సోదర దేశీయుడైన కీ॥ శే॥ డా॥ ఈ. రాఘవేంద్రరావుగారి చిర సంస్మరణార్థము మీరు కృషిచేయుచున్నందుకు నాకు సంతోషమైనది. తమ జీవితకాలంలో దేశానికి లోకప్రశస్తమైన సేవ చేసిన డా॥ ఈ. రాఘవేంద్రరావుగారి యెడల నాకుగల గౌరవభావమును మీతోబాటు నేనుకూడా వెల్లడించుచున్నాను.

డా॥ శ్యామప్రసాద ముఖర్జీ

ప్రజాసేవ వారి మనోభీష్టం

డా॥ ఈ. రాఘవేంద్రరావుగారు ప్రతి ఆంధ్రుని హృదయంలోను స్థిరంగా వెలసియున్నారు. వారితో నాకు స్వయంగా పరిచయంకలదు. వారితో కలిసి అనేక పర్యాయములు సంభాషించియున్నాను. ఆయన రాజకీయరంగంలో సాధారణ దేశసేవకుడై పనిచేసినప్పటికీ, మహోత్కృష్ట నాయకుడైనప్పటికీ, రాష్ట్రీయ గవర్నరు పదవి వహించినప్పటికీ, తన శక్తికొలదీ దేశసేవ చేయవలెననే మనోభీష్టం తప్ప ఆయన కింకొక కోరికలేదు. కడపటిపర్యాయము నేను వారిని చూచినప్పుడు, వారు అస్వస్థులై లేవలేక పరుండియుండిరి. కాని, వారు నాతో మాట్లాడినంతసేపు మొదటినుండి తుదివరకు ఆంధ్రదేశమునకు ఆంధ్రులకు సంబంధించిన వ్యవహారసమస్యలను గూర్చియే వారు నాతో మాట్లాడిరి. "భగవత్సృష్టిలో ఉత్కృష్టమైన విశుద్ధ హృదయం"అనే సుభాషితం వారిని స్మరించినప్పుడు తలంపుకు వస్తుంది. ఆయనకు వంకరటింకర ఆట పనికిరాదు. ఆట ఆడితే సూటిగా ఆడాలి ఆయన అవసానకాలమువరకును, ఆంధ్రులకొరకై పాటుబడినవాడు. కనుక, ఈరోజున మనము ఆయనను స్మరించి గౌరవించడంవల్ల మూడుకోట్ల జనాభాగల ఆంధ్రులు తమ్ము తాము గౌరవించుకొనుచున్నారని గ్రహించవలెను మన సంకల్ప పరమావధిని సాధించుటకై మనము నిరంతరకృషిచేయుటవల్లనే, వారి జీవితమును,వారి దేశసేవను మనము ప్రశస్తంగా సార్థకముగా సంస్మరించినట్లగును. ఆయనతీవితంలో ఏమనోరథసిద్ధికై ఆయన పాటుపడెనో, ఆమనోరథమును సాధించుటకొరకే మన మింకను కృషిచేసి వారిప్రయత్నమును కొనసాగించుటవల్లనే వారియాత్మకు నిజమైన శాంతి చేకూరగలదు. ఆదేశభక్తుని జీవితసంస్మరణమువల్ల మనకే మాభ్యుదయమునై మనలో ఉత్సాహమతిశయించి మనలో నికరమైన ఏకీభావము సమష్టిభావము ప్రబోధమగుగాక!

—సర్ విజయా.

కీ॥ శే॥ సత్యమూర్తి చిత్రపట ఆవిష్కరణ

రేపు సాయంత్రం 6 గం॥లకు మాంటు గోడ్డు మద్రాసు మహాజనసభ భవనంలో కీ॥ శే॥ ఎస్. సత్యమూర్తిగారి చిత్రపటాన్ని డా॥ జయకర్ గారు ఆవిష్కరిస్తారు. శ్రీ బులుసు సాంబమూర్తిగారు అధ్యక్షత వహిస్తారు.

రాఘవేంద్రరావుగారి త్రివర్ణ చిత్రపటానికి ఛాయ

డాక్టరు రాఘవేంద్రరావుగారిని గురించి డా॥ జయకరుగా రిదివరలో చెప్పిన విషయము.

అశేకసంవత్సరములు మేధావులయిన కాంగ్రెసులో చేరియుంటిమి. ఉభయులము స్వరాజ్యపక్షమునందు సభ్యులమైయుంటిమి. కాంగ్రెసువారసోల్లంఘన కార్యక్రమము నుపక్రమించినప్పుడు దానితో సేకీభవింపలేక, ఇరువురము దాదాపు ఒకేసమయమున కాంగ్రెసునుండి చీలిపోయితిమి. తరువాత 1939-40 రెండుసంవత్సరములు లండనులో నున్నప్పుడు మా కిరువురకు పరిచయము మరింత అధికము, సన్నిహితము నయ్యెను. కనీసము వారమునకు రెండుతూరులైన ఒండొరులము కలిసికొనుచుండెడివారము. ఒకపర్యాయమువారింట నేనుభుజించుటయు రెండవమారు మా హోటలులో నా ఆతిథ్యమును వారు స్వీకరించుటయు జరిగెడిది. అప్పుడు నేను రాఘవేంద్రరావుగారియొక్క అద్భుతమైన బుద్ధిప్రాఖరమును, భావౌన్నత్యమును పూర్తిగా గ్రహించగల్గితిని. మాతృదేశముయొక్క స్వాతంత్ర్యమును స్పష్టముగా పీఠింపజాలిన చేవలు దీరిన దేశభక్తుడు. మధ్యరాష్ట్రీయులందు ఆతని కొందరు మిత్రులవలె గాలిలో కరగిపోయెడి భావోద్రేకమునకు బలిగాక, వాస్తవికదృష్టి నలవరచుకొనిన గంభీరవ్యక్తి; వ్యక్తులను గురించిగాని, వ్యవహారములను గురించిగాని క్రమపరు స్వభావము కాదాతనిది. ఎవరివెట్టివారో, వారి వైజయెటువంటిదో తూచినట్లు కని పెట్టగల నేర్పరి.

ఇండియా కార్యాలయమందు భారతకార్యదర్శికి సలహాదారుడైయుండి తరుచుగా ఆతడు సేకమైన ప్రధాన రాచకార్యములను చక్కబెట్టవలసియుండెడిది. ఆతని నిర్భయత్వము, భారతరాజ్యాంగ, సాంఘిక ఆర్థికాది వివిధ విషయములందు ఆతనికి గల సర్వతోముఖ పాండిత్యము, సలహా యిచ్చుటలో ఆతడు కనపరచు సాహసము, పట్టుదల, ఇండియాలో ఆంగ్లేయులతో ఆయనకు గల అపార సాంగత్యము, స్వరాష్ట్రీయులకు గవర్నరుగనుండి సాగించిన ప్రతిభాయుతమగు పరిపాలనా నిర్వహణము, ఆతడే హోదాలో పోలీసు, సైనికశాఖలలో సైతము ఆత్మగౌరవమునకు భంగములేని రీతిని మైత్రి నెరపిన విధానము, లండనులోనూడ ఆతడు కన్నరచయిత వచ్చిన వివరణ, ఔదార్యములు, ఈసుగుణపుంజమంతయు చేరి శ్రీరాఘవేంద్రరావును దేశారాధన యందప్రతిమానునిగ, ఆదర్శవ్యక్తిగ కనేను. ఇండియా కార్యాలయమందు ఆతని ఉద్యోగనిర్వహణముపైతము ప్రకాశరహితముగ నుండలేదు. ఇండియా కార్యాలయమందలి చీకటిగోడలనడుమ నడచు వ్యవహారములు పెరవారెరుగుటకు సామాన్యముగ వీలుండదు. ఐనప్పటికిని, ఇండియాకార్యదర్శి సలహాదారుగ శ్రీరాఘవేంద్రరావుగారిని, వారివలె ఎరిగినవారికిమాత్రము శ్రీరావుగారెంతటి అకలంక దేశభక్తుడో, ఎట్టిదైర్యశాలియో, భారతదేశము గర్వింపజాలిన ఎట్టి ప్రతినిధియో తెలియగలదు.

రాజప్రతినిధి కార్యనిర్వాహకసభ్యుడుగ నియమించబడినపుడు, భారతదేశమందలి జాతీయ భావముల కనుగుణ్యముగ తన విధులను నిర్వర్తింపగలిగిన వ్యక్తి ఈతడని నేను గొప్పగా ఆశించితిని ఆపదవిలో అనేక లోపముల జాతడు పరిదిద్దగలిగెడివాడు. ఆతడు మనియుండిన చో, రాజప్రతినిధి కార్యవర్గమున సంయుక్త బాధ్యత అధికమై యుండెడివనుటకు సందియము లేదు.

క్రిప్సు రాయబారములప్పుడు, ఆతని ఆహ్వానముపై 13 దినములు శ్రీ రాఘవేంద్రరావు యింట వారి అతిథిగా యుంటిని. భారత చరిత్రలో ప్రధానమైన ఆ ఘట్టమును గురించి అనుదిన మాతనితో చర్చించు నవకాశము కలిగినది. ఆయనభావ ఆత డధిష్ఠించిన ఉన్నతపదవికి తగియుండెను. క్రిప్సురాయబారములప్పుడు రాఘవేంద్రరావుగారు నిర్వహించిన విధులు గాని, రాజప్రతినిధి సభతో వారికి గల సంబంధము గాని సంపూర్ణముగ మన కెన్నటికిని తెలియకపోవచ్చును. వీటిని గూర్చి మాటాడుట కింకను ఇది సమయము కాదు. ఆతడు మనలను వీడి చనినాడు. అయినా, అత్యంతభక్తిగౌరవములతో మనలో అశేషుల స్మృతిపథములందు ఆయన చిరంజీవియైయుండగలడు.

డాక్టరు. యం. ఆర్. జయకర్

డా. జయకర్‌కు ఘనమగు స్వాగతం

మద్రాసులో వారికార్యక్రమం

చెన్నపురి, డిసెంబరు 5:—

చెన్నపురి ఆంధ్రమహాసభలో ఈరోజు సాయంత్రం డా॥ రాఘవేంద్రరావు చిత్రపట ఆవిష్కరణ నిమిత్తం డా॥ ఎం. ఆర్. జయకర్ గారు నిన్న సాయంత్రం మద్రాసు వచ్చారు. చెన్నపురి ఆంధ్రమహాసభ, మద్రాసుమహాజనసభ, జాతీయవిద్యార్థిసంఘముల యాజమాన్యాన వారికి సెంట్రల్ స్టేషనులో ఘనమగు స్వాగత మొసంగబడినది. పురప్రముఖులు చాలమంది వారికి స్వాగతమిచ్చారు. అశేకసంఖ్యలతరమున వారికి పుష్పమాల లర్పించారు. జయకర్ గారు కుమారరాజా ముత్తయ్యచెట్టిగారి అతిథిగ వుంటున్నారు.

జయకర్ గారికి సన్మానం

మాంబళం యువజన సభవారు 6 వ నేటి సాయంత్రం 5 గం॥లకు శ్రీ జయకర్ గారి గౌరవార్థం అల్పాహార విందు గావిస్తారు.

పోలీసుకేసు ఉపసంహరణ

సుమారు అయిదుమాసాలక్రితం డిఫెన్సు రూల్సుక్రింద అరెస్టుచేయబడి, జామీనుపై విడుదలకాబడిన బసవరాజు సుబ్బారావుగారి కుమారునిపై పెట్టినకేసును, పోలీసువారే ఉపసంహరించుకొనిరి. (స్వ. వి.)

బేషరతుగ యు. పి. డిటెన్యూలు నలుగురి విడుదల

గోండా, డిసెంబరు 4.—

గోండాజిల్లా కాంగ్రెసుసంఘ అధ్యక్షులు పండిత మహేశ్‌దత్తుపాండే, ఉపాధ్యక్షులు బాబూర్ నరాంగ్‌సింగ్, పండిత సత్యనారాయణపాండే, ఆఫీసు కార్యదర్శి నలుగురు యు. పి. డెటెన్యూలు ఎట్టి షరతు లేకుండా గోండాజిల్లా జైలునుంచి విడుదల చెయ్యబడ్డారు. వీరు 1942 ఆగస్టులో భా. ర. సి. 129 సెక్షనుక్రింద అరెస్టుచేయబడి యుండిరి.

వంగమాజీప్రధాని ఫజలుల్ గారికి జబ్బు హెచ్చుగా వుంది. ఆయనస్థితి ఆందోళన కలిగిస్తోంది. ప్రధాని నాజిముద్దీన్, కౌన్సిల్ చీఫ్‌విప్ వచ్చి ఇవాళ హక్ గార్ని చూచి వెళ్లారు.

చేసిన సేవా, చూపిన దక్షతా స్తుత్యం

శ్రీ రాఘవేంద్రరావుగారిలాంటివారు అరుదుగాగాని లభించరు

వీరు కృష్ణాజిల్లావారు. పెదమద్దాలికోపురస్తులు. శ్రీ అడుసుమిల్లి హరినీడుగారు వీరి బావమరది. వీరు జీవితమంతా మధ్యరాష్ట్రీయులలో గడపినవారు.

రాఘవేంద్రరావుగారి పూర్వీకులు కంట్రాక్టులకోసం సీ. పీ. వెళ్లారు. రైళ్లువచ్చిన తరువాత ఆ కంట్రాక్టులు ఆగిపోయినవి. రాఘవేంద్రరావుగారితండ్రి నాగన్నగారు వర్తకంకోసం నాగపూరునుంచి విలాసపూరు జిల్లారు. అక్కడ వారు వేలకొలది ఆస్తి సంపాదించారు.కుమారుడు రాఘవేంద్రరావుగారిని ఉన్నతవిద్యాభ్యాసానికి ఇంగ్లండు పంపారు.

తొలిరోజులు

రావుగారు బారిస్టరు ప్యాసయి ఇంగ్లండునుంచి వచ్చినతరువాత వృత్తిలో చేసినపరిశ్రమ, చూపిన శ్రద్ధా అంతా ఎన్నతగినవి కావు. లోకమాన్య బాలగంగాధరతిలక్ భారతరాజకీయాలకాలం ఏకసూర్యునివలె విహరిస్తున్న రోజు లవి. రావుగారు లోకమాన్యునిపద్ద, తదితర మహారాష్ట్రీయాయకుల వద్ద రాజకీయాల్లో మొదటిపాఠాలు నేర్చుకున్నారు. బిలాసపూరు మునిసిపల్ చెయిర్మన్‌గా రాజకీయజీవితమును ప్రారంభించారు. 1918 లో లోకమాన్యుడు అప్పగించిన పిదప మహాత్మాగాంధీగారిసారథ్యం కిందికి భారతరాజకీయశకటం వచ్చింది. దానిని పంబడించినవారిలో రావుగారు నొకరు. 1927 వరకు రాఘవేంద్రరావుగారు కాంగ్రెసులో ప్రసిద్ధనాయకులుగా నున్నారు. మహారాష్ట్రీయ కాంగ్రెసు సంఘానికి రాఘవేంద్రరావుగారు మొదటి ప్రెసిడెంటు. రావుగారు కాంగ్రెసులో ఉన్నంతకాలం ఇంచుమించు దానికి ప్రెసిడెంటుగానే ఉన్నారు.

నాగపూరులోనే రాష్ట్రానికి రెండేళ్లు ప్రధానామాత్యుగానూ, ఏడేళ్లు గృహసచివుడుగానూ, నాలుగుసూపాలు గవర్నరుగానూ పనిచేశారు. 1927 మొదలు 1937 వరకూ రాష్ట్రం అంతటా తన అధికారాన్ని నిరాటంకంగా చెలాయించారు.

1922 లో గయాకాంగ్రెసు తరువాత, మోతీలాల్ నెహ్రూ చిత్తరంజన్ దాసులు గాంధీ ఉద్యమం రాజకీయవిజేతాన్ని సవాల్ చేశారు. 1926 లో జరిగిన ఎన్నికలకై స్వరాజ్యపార్టీని స్థాపించి కాంగ్రెసు వారిని శాసనసభలకు నిలిపారు. శాసనసభల్లోకి వెళ్లి ప్రభుత్వాన్ని ప్రతిష్టంభింపచేయాలని చేసిన ఎత్తు ఇది. కాంగ్రెసు చేసిన ఈ ఎత్తు మంత్రిపదవులు ఏర్పడకుండా చేయాలని. అన్నిరాష్ట్రాలలోనూ ప్రయత్నాలు జరిగినవి. సీ. పీ. లో తప్ప ఇతరరాష్ట్రాల్లో ఎక్కడా సాగలేదు. సీ. పీ. కాంగ్రెసు పార్టీకి రాఘవేంద్రరావుగారు అప్పుడు నాయకుడు.

ఇంటా? బయటా?

1927 లో రాఘవేంద్రరావుగారి రాజకీయదృక్పథంలో విపరీతమైన మార్పు కలిగింది. బయట వుండి ప్రజకు మేలుచెయ్యడానికి ఎంతచేసినా ఆలస్యంకాకుండా మనదని తోచింది. మంత్రి అయినాడు. ఒప్పుడు ప్రభుత్వాన్ని ఎర్రజెండావలె భయపెట్టిన ఖద్దరుబోటోపీతోనూ ఖద్దరుదుస్తులతోనూ గవర్నరుగద్దెమీద కూర్చుని రాష్ట్రాన్ని శాసించాడు.

1932 లోనే ఎవ్వరూ కలలు సైతం కాంచని రైతుఋణవిమోచన చట్టాన్ని సీ. పీ. లో ప్రవేశపెట్టాడు. ఈఋణ విమోచనచట్టంవల్ల ఎనిమిదివేలట్ల రూపాయల బరువు రైతుల పన్నుమీంచి తొలిగిపోయింది.

గవర్నరుగా పనిచేసేప్పుడు సామాన్యుడు ధ్యమ తరగతి పౌరులనిదుస్తులతో పే ప్రజానీకంతో కలిసి మెలిసి పనిచేసేవారు. ఒకసారి రాఘవేంద్రరావుగారు పర్యటనం చేస్తుండే—చిన్న పుద్యోగస్థుడైన వారిబాల్యమిత్రుడు 'హాలోమిస్టర్ రావు' అని పిలిచి పేక్ హాండు చేసెనట. రాఘవేంద్రరావుగారు పదినిమిషములపాటు కులాసాగా కబుర్లుచెప్పి పంపించారట. ఇది మరి ఇంగ్లీషువద్దకుల ప్రకారం అమర్యాద. రాఘవేంద్రరావుగారు వెళ్లిపోయినపిదప పోలీసువారు ఆయన్ని అరెస్టుచేశారు. రాఘవేంద్రరావుగారికి ఈసంగతి తెలిసి ఆయన్ని విడిపించారట. పోలీసుల్ని మందలించారనీ తెలుస్తుంది.

1938 లో ఇందూరులో దివాను పదవి ఖాళీఅయింది. రాఘవేంద్రరావుగారిని దివానుగా వేసుకోవాలని దుర్బారాజావా రెంతో ప్రయత్నంచేశారు. 'నేనా! ఒక స్వదేశ సంస్థానంలో దివానుగా వుండి సమాధి కట్టుకుంటానా?' అని రాఘవేంద్రరావుగారు మహారాజావారి కోర్కెను నిరాకరించారు. 1940 లో జయపూరు దివానుపదవి ఖాళీ అయింది. గాంధీగారి అనుమతిపైన జయపూరు దివానుపదవి ఒప్పుకోవలసిందిగా జమ్నాలాలుబజాజుగారు ఉత్తరాలు రాసి ప్రాధేయపడ్డారు. 'నేను అంగీకరించలేను' అని రావుగారు ఇంగ్లండునుంచి జవాబు చెప్పారు.

సానుభవం

1942 జూన్ 15 వ తేదీ ఇండియా గవర్నమెంట్ అసాధారణ గెజెట్‌లో ఇలా అచ్చయింది. 'డాక్టరు రావు చిన్నవయస్సులోనే తనరాష్ట్రంలో గొప్ప ప్రాముఖ్యం సంపాయించాడు. మినిష్టర్‌గానూ, హోం మెంబరుగానూ, కొద్దికాలం గవర్నర్‌గానూ కూడా పనిచేశాడు. ఛీఫ్ మినిష్టర్‌గా కూడా కొన్నాళ్లుండి పద్ధాలుకు సంబంధించిన కొప్పదపుల నధికరించి ఆ రాష్ట్రంలోని పరిపాలన వ్యవహారాల్లో శాశ్వతమైన కీర్తిని సంపాయించాడు. 1939 వ సం॥లో ఇండియాసుంత్రి సలహాదారుడిగానూ, 41 లో వైస్రాయి కోరికమీద ప్రజారక్షణశాఖసభ్యుడుగానూ పనిచేశాడు. రోగిగా వుండి గూడ ప్రజారక్షణశాఖ వ్యవస్థలో ఆయన చూపిన దక్షత, స్ఫూర్తిత్వం. ప్రజాకార్యములలో ఎంతో అనుభవము కలిగి, పరిపాలనా కౌశలం కలిగి తాను చేసిన వుద్యోగాల్లో అసామాన్యమైన ప్రముఖ్యాన్ని సంపాయించిన, అరుదుగా దొరికే సమర్థకస్థుడైన సహచరుణ్ణి కోల్పోయినందుకు రాజప్రతినిధి శోకాక్రాంతుడైనాడంటే విషాదకరమైన ఆయన మృత్యువు ఆయన తన రాష్ట్రంలోనూ అఖిలభారతభూమిలోనూ ముంగుముంగు చేయదలచుకొన్న సేవలను త్రుంచివేసింది. వైస్రాయి ఆయన కుటుంబానికి సానుభూతి చూపిస్తున్నాడు.'

స్మారకసంఘ నివేదిక

డా. ఈ. రాఘవేంద్రరావుగారి స్మారకచిహ్నకమిటీవారు యింతవరకు నెరవేర్చిన వ్యవహార కార్యముల నివేదికలో యీక్రింది విషయములను వివరించిరి.

డా. ఈ. రాఘవేంద్ర రావుగారు 15-6-42 తేదీని 52 సంవత్సరముల వయస్సులో స్వర్గస్థులైరి. వారు దేశభక్తి తత్పరులు. స్వతంత్రమైన భావాలు కలవారు. అట్టి వారు మరణించుటవల్ల దేశమంతయు చింతాక్రాంతమైంది. ఆయన మనకు పొరుగునఉన్న మరొకరాష్ట్రములో పెరిగి పెంపొందియుండినప్పటికీ, ఆయన పూర్తిగా ఆంధ్రుడే - ఆయన ఆంధ్రుల అభివృద్ధికై నిరంతర కృషిచేశారు.

వారు ఇండియా కార్యదర్శి అనుచరమండలిలో సభ్యుడుగా పనిచేయుటకై లండనుకు పోవునప్పుడు మద్రాసుకు వచ్చి యుండిన ఆనాడు చెన్నపురిఆంధ్రమహాసభవారు వారి గౌరవార్థం సభ చేశారు ఆ సభవారే నేడు వారిని సంస్మరించుటకు పూనుకొనుట సమంజసంగా ఉంది.వారు మరణించిన కొలదిదినములకే యీ సభవారు మద్రాసు పౌరుల సమావేశమొకటి బి. రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతను జరిపిరి. రాఘవేంద్ర రావుగారి జ్ఞాపకార్థంగా ఒక చిహ్నమును నెలకొల్పవలెనని ఆ సభలో తీర్మానించిరి.అందుకొరకై ఒకకమిటీని ఏర్పాటు చేయడమైనది.

రాఘవేంద్ర రావుగారి తైలవర్ణ చిత్రపటమును తయారుచేసి చెన్నపురి ఆంధ్ర మహాసభకు సమర్పించవలెనని తీర్మానింపబడెను. స్మారక నిధికై వసూలు చేయబడిన ద్రవ్యంలో అంతకొరకయి. ఖర్చు అయిన మొత్తంగాక, మిగిలిన ద్రవ్య మున్నయెడల, అది మద్రాసు నగరంలోని హరిజన బాలురవిద్యాభివృద్ధికై యీ సభవారి ఆధ్వర్యమున వినియోగింపబడవలె నని తీర్మానింపబడినది. మొత్తం రూ 7,527 లు వసూలైన విందులో యీ స్మారక చిహ్నమునకై కావలసిన వస్తువులుపోగా మిగిలినమొత్తము డా॥ రావుగారిపేరిట కొన్ని బంగారుపతకములు మద్రాసువిశ్వవిద్యాలయములోని విద్యార్థులకు ఇచ్చుటకుగాను విద్యార్థుల ఉచితవేతనము లొసంగునిమిత్తమై నిధుల నేర్పరచుటకుగాని వినియోగింపవలెనని విరాళము నిచ్చిన దాతలు తమకోరిక నెరింగించిరి గనుక అప్రకారము నెరవేర్చబడును.

ఈతైలవర్ణచిత్రమును శ్రీ పి. నాగేశ్వరరావుగారు (బొంబాయి) రచించిరి. వారి చిత్రకళానైపుణ్యము సుప్రసిద్ధమైనది. అదినే డిపుడు బహిర్గత మొనర్చబడుచున్నది. ఈపటమును బహిర్గతమొనర్చుటకై డా॥ యం. ఆర్. జయకరుగారు మనవిన్నపమాలించి విచ్చేసినందుకు మనము ధన్యులము ఈ ఆవిష్కరణసభ గత ఆగస్టు 17 తేదీన జరిగియుండవలసినది కాని, శ్రీ జయకరుగారు అప్పుడు అస్వస్థులగుటచే సంకల్పింపబడిన సభ వాయిదావేయవలసివచ్చెను. వారిప్పుడు విచ్చేసినందుకు మహాకృతజ్ఞతావందనములు సమర్పించుచున్నాము. ఈసభకు అధ్యక్షతవహించుట కంగీకరించిన శ్రీయం. వంకటసుబ్బారావుగారికి మేము కృతజ్ఞతాబద్ధులము. కమిటీకి సలహాలిచ్చుచు తోడ్పడిన బులుసు సాంబమూర్తిగారికిన్ని, ఈ స్మారకనిధికి భూరివిరాళము నొసగిన బొబ్బిలి రాజాసాహెబుగారికిన్ని, పి. యస్. బి. రంగస్వామినాయుడుగారికిన్ని, బి. రంగస్వామినాయుడుగారికిన్ని (కోయంబత్తూరు) మేము కృతజ్ఞతావందనములు చరియించుచున్నాము. ఈ దేశభక్తుని ఆకారపటము అనేక పురుషాంతరములవారికి ప్రబోధకరమై దేశజాన్యవిమోచనకు మార్గదర్శక మగుగాక యని విశ్వసించుచున్నాము.

అరేబియన్ నైట్సు కథలు

(2-వ పేజీ తరువాయి)

నాపైపునకే వచ్చుచున్నట్లు కనుగొంటిని. మరల నేదియో కీడు సూచనమున్నదని భయపడి, స్వీయరక్షణార్థ మచ్చట దట్టముగా పెరిగియున్న యొక్క చెట్టు నెక్కి, కొమ్మలలో తలదాచుకొంటిని. ఆనావ తీరమునకువచ్చిన తరువాత నంగుండి పడిమంది భానిసలు, గుర్రములు మొదలగు పరికరములతో దిగి, అరణ్యమధ్యమునకు పోయిరి. వారొక స్థలమున త్రవ్వగా నొకచిన్న ద్వార మగుపడినది. ఆ తలుపు తెరచి, ఓడలోనున్న సరకుల నన్నిటిని అందులో చేర్చిరి. తరువాత నొక వృద్ధు డొక సుందరుని కేలగొని ఆద్వారము దాటిలోనికిపోయెను. నేనట్టి సౌందర్యవంతుడగు యువకుని యెన్నడును చూడలేదు. కొంతసేపటికి వృద్ధుడొకడును వైకి వచ్చినతరువాత భానిస లెల్లరును యథాప్రకార మాతలుపును మూసి పైన మట్టితో కప్పివైచిరి. వృక్షశాఖలలోనుండి యీవింత నంతను గాంచుచు విషణ్ణహృదయుడ నైతిని. మరల వారందరును నావనెక్కి యెచ్చటికిపోయిరి. ఈ వింత కనుగొనవలెనెడి కుతూహలమానసుడనై ఆప్రదేశమునకు బోయి, తలుపు తెరచి, మెట్లమార్గమున భూగర్భమున నిర్మితమైన యొక విశాలగృహమున కరిగితిని. అచ్చట నున్న అమూల్యవస్తువులకు మేరలేదు. ఆయువకుడు సుగంధసంశోభిత మగు నొకసోపాపై గూర్చుండియుండెను. ఆతడు నన్ను గాంచినతోడనే చెలచెల బోవు మోము గలిగియుండెను. అది చూచి "మిత్రమా! నీ కెట్టి భయమును లేదు. నేనును నీతోడి మానవుడనే దురదృష్టవశమున నిచ్చటికి వచ్చితిని. నీచరితమును విన మిసలసుఖాహలపడుచున్నాను" అని అంటిని. అంత నాతడు ధైర్యముదెచ్చుకొని తన వృత్తాంతము నిట్లు చెప్పసాగెను.

(సశేషం)

ఆతంకనిగ్రహ మాత్రల్లు

దేనికివినియోగపడునో మీకు తెలియునా?

వీర్యనష్టము, అకాలములోనే నీరసము, శరీర, మానసిక దౌర్బల్యము, గుండెదడ, ఆకలి లేకపోవుట, మాంద్యము, అజీర్ణము మున్నగు దోషముల నీమాత్రలు నిర్మూలించును.

పైన ఉదాహరించిన దోషములతో మీరు బాధపడుచున్నారా? అటులైన యీమాత్రలు సేవించి బాధనివారణచేసుకొనుడు. ఒకసారివాడి, సంతృప్తిపొందుడు

32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1/4.

ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, మదరాసు.

ఏజంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పార్కురోడ్డు, బెజవాడ. నీలం & కో, మైర్రోడ్డు, విశాఖపట్టణము. ఆర్. వి. యన్. శర్మ, రాజమహేంద్రవరము.

—:జాతక ఫలములు:—

జనన తేది, జనన కాల ఘడియలు, ప్రస్తుత వయస్సుతో 2 అరచేతుల ముద్రలు పంపినచో జాతకుని ఆయుర్దాయములు; కళత్రములు, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకుగాని, 1 సం॥వరకు మాసవారీ ఫలములుగాని రు 1-4-0 అగును.

ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము, (తయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా

వామన్ గోపాల్ గారి



అయోడెజ్డు

సరసపరిల్లా

రక్తమునుపరిశుభ్రపరచు దివ్యౌషధము

Dr. Gowramarao Kesineo & Son., Thakurdwar BOMBAY 2.

ఉచితము

మా రేడియం న్యూగోల్డు, ఆభరణాలను అమ్మి నెలకు రు. 800/-లు గడించుకొనండి ఇది గీటురాతిపై అసలుబంగారంవలె నుండి తీగగాను, రేకుగాను చేయనగును. 6 తులల రేడియంగోల్డు ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒక జత చెవిపోసులు, రెండు క్రొత్త ఉంగరాలు కాంపిలుగా పంపబడును. క్యాటలాగు పూర్తివివరాలు ఉచితము. 2(2-111)

NEW GOLD WORKS Ltd., P. B. 240, Lahore.

నరములపటుత్వమునకు మెహతాకం పెనీవారి

భాస్వర తైలము

(పైపూతకు)

శరీరములో ఏభాగమునందున్న కొప్పులనైనను నిర్మూలించు దివ్యౌషధము. ధాతుపుష్టికి దీనిని పైపూతకుపాడి, మర్దనచేసిన క్షీణించిన నరములకు పటుత్వము చేకూర్చును.

K. S. MEHTA & CO., Chemists & Druggists, 234, China Bazar, MADRAS

మనగ్రామాల్లో ఆర్థికజీవనం

(3 వ పేజీ తరువాయి)

తీరికగానున్నవేళలలో ప్రతీఇంట్లోను స్త్రీలు నూలు వడికేవారు. కాని, ఇటీవల మధ్యకాలంలో వచ్చిన యంత్రయుగముతో అవన్నీ మాయ మయాయి. మాటవరుసకు, అవన్నీ ఇప్పుడే వుంటే, ఈ యుద్ధమువలన పరిగా వస్తువులే దొరకక మనము పడే బాధ కొంత తగ్గేది కాదంటారా? చెప్పండి.

ఇంకోవిషయము. అప్పట్లో ప్రతీగ్రామంలోను సాధారణంగా కమ్మరి, కంసాలి, నడ్రంగి, సాలె మొదలైనవనివాళ్లు ఉండేవారని చెప్పేం. వారివిద్య వారిసంతతికే చేర్చి ఆవూరిలోనే ఉంచి, పూరిజనాభాకు ఏవిధమైనలోటూ లేకుండా చేసేవారు. ఏలాగు? వారికిచ్చిన మాన్యములను అనుభవించుచూ ఊరును అంటిపెట్టుకుని ఉండేవారు. కాని ఇప్పుడిప్పుడు అంటే ఈయంత్రయుగంలో వాళ్లుకూడా నెమ్మదిగా, దగ్గరదగ్గరనున్న పట్టణాలకు దారితీస్తూ, ఏకర్మాగారాల్లోనో చేరి హెచ్చుసంపాదనలకు ప్రయత్నించుటచే, పూర్వపుకట్టుబాటు చెడి, రైతులకు కొంత యిబ్బంది కలుగుతూందనే చెప్పాలి ఆర్థికంగా.

కాని, పూర్వపురోజుల్లో, గ్రామములో ఏదో ఓపావుకారు బాగా డబ్బుగలవాడుండి, ఆవూళ్లో రహితులకు ఎక్కువవడ్డీకి బదుళ్లిచ్చి, బాకీలు పైంచి, వారిభూములు ఇట్లు వశయిరాలు అన్నీ భుక్తముచేసుకొనేవాడు. దానివలన ప్రజలు చాలనష్టములనుభవించేవారు. భూములూ, స్థలములతోపాటు బంగారునగలు, చెంబుతప్పేలాలు కూడ తాకట్లుపెట్టి చాల బాధపడేవారు. కొగితంవాతిలే తక్కువ, రిజిష్టరీలు లేనేలేవు. తాటాకుల జాబితామీదనే పద్దు, ఆపద్దే సర్వస్వమున్ను.

ఇప్పు డట్లుగాక ప్రతీచోటా పరపతి సంఘములు, సహకారసంస్థలు ఏర్పడి, రైతులకు తక్కువవడ్డీలో ఋణములు అందుబాటులో ఉంటున్నవి. దీర్ఘకాలపు టప్పులు కావలిస్తే, భూమి తణఖాసంస్థలుకూడ, సహకారశాఖవారు శాస్త్రీయపద్ధతులపైన ఏర్పరచిరి. వీటివలన ప్రజలు వడ్డీరూపముగా అప్పులవలన ఆశీనష్టపడి చెడిపోవుట లేదు. పూర్వము సహకారదగ్గర అప్పుతెస్తే వడ్డీ ఇచ్చుటేగాక కొన్నివిపరీతపుపద్ధతులు కూడ ఉండేవి. సాధారణంగా, పల్లెటూళ్లో అప్పులిచ్చే సహకారే వర్తకుడుకూడ అయివుంటాడు. ఆ అప్పుపుచ్చుకున్న ఆసామీ రైతు అయితే ఇక చెప్పేరా, చేలో పండిన ఫలసాయమంతా తక్కువధరకు ఆసావుకారులే విక్రయించాలె. ఏమాత్రమయినా రైతు అప్పులెచ్చాడా అంటే, పూర్తిగా మునిగిపోయాడన్నమాటే. ఇప్పటికలాంటిబాధ లంతగా ఉండటాని కవకాశాలు తక్కువ.

ఈసంస్థలన్నీ వచ్చాకనే, రహితు ఋణములు ఎక్కువచేయుటకు అవకాశము కేర్పడ్డాయనీ, దానివలన అనవసరపు ఋణములుచేసి రైతు పాడవుయిన్నాడనీ ఒక వితండవాదము కొన్నిచోట్ల గ్రామాల్లో లేకపోలేదు. దీనికి కారణములు, అజ్ఞానము, విద్యావిహీనత, మూఢనమ్మకములు అని మూడు ముఖ్యంగా చెప్పాలి.

ఏమంటారా, మార్పు అన్నివిషయాలలోను వచ్చిం దని ముందే మనవిచేశాను. ప్రపంచంలో కాలంతోపాటు మార్పు అన్నింటిలోను వచ్చింది. కౌవాలన్నా వద్దన్నాపరే, నచ్చినా, నచ్చకపోయినా పరే, మన దృక్పథంలోనే కాదు, ఆచారవ్యవహారములలోనే కాదు, ప్రతీవిషయంలోను. ఈఅవీనయుగంలో యీమార్పులకు అలవాటయి తట్టుకోవలెనంటే కొంతవిద్య సహాయము చేయాలి. అవిద్య పల్లెప్రాంతాలలో చాల వెనుకబడివుంది. కాబట్టి, పల్లెప్రాంతజనులు, నవయుగంతోకలసి, నవీనదృష్టిలోఐక్యంకావటానికి చాలాధర చెల్లించాలిసొచ్చింది. పూర్వపద్ధతిలో బహుఆడంబరంగా జరుగుతూ వచ్చిన వివాహాదికార్యాలకు ధనముమాత్రము హెచ్చుగా వెచ్చింపవలసివస్తూ ది. ఇప్పట్లోకూడ అదేరీతిగా చేయబలె నంటే, ఇప్పటి సుఖవైన పద్ధతులలో చేయుట అంత టూకీగా మారి అలవరచుకో లేకున్నారు. అప్పటి గుట్టుతీవనం కూడా పోయిం దిప్పుడు పూర్తిగా.

వస్త్రధారణములో ఇప్పుడు వెనుకటికన్న, సవనాగరికతనుబట్టి, ఎక్కువ అవసరములూ, కోరికలూ కలుగుచున్నాయి. కనుక వీటి అన్నిటికొరకు వెచ్చించుటకు, ఆదాయమునుబట్టి, సరిచేసుకొనేశక్తి లేక, అనవసరపు ఖర్చులకు లోనై, అప్పులుచేసి పాడవుచున్నారేకాని, ఎవ్వడయినా పాడయితే, కేవలము వ్యవసాయమునకుగాని, మరొక వృత్తికొరకుగాని ఋణముచేసి చెడిపోవుట లేదని నానమ్మకం.

అయితే, ఆదాయమునుబట్టి, ఖర్చు సరిచూచుకుంటూ జాగ్రత్తగా కాలక్షేపం చేస్తే, యీపరపతిసంస్థలు వచ్చినతరువాత రహితుకు చాలా వరకు ఋణవిముక్తి అనునదనడమాగ్గాలు కలిగేయేమో ననిపిస్తుంది.

మొత్తంమీద తక్కిన అన్నిటితోపాటు ఆలోచిస్తే, ఆర్థిక పరిస్థితులలోకూడ గ్రామాలలో, చాలమార్పువచ్చిందనే చెప్పితీరాలి. ఇంకా బోలెడంత వస్తుందికూడా.

(ఆలిండియా రేడియో అనుమతిని)

సత్యధర్మాలను కాపాడడమే విద్యావిధాన పరమోద్దేశ్యము

వైదికయుగములో విద్యాపద్ధతులు

(గత సంచిక తరువాయి)

[శ్రీ డాక్టర్ కుప్పన్ రాజా]

ఏమి చేయాలో ఎంతకుచేయాలో ప్రతి నాగరకుడు తెలిసికోవలెను. నాగరకుడు యంత్రంలాటి మనిషి కాదు. ఏదేని ఒక విధిలో ఒక మంత్రమును ఉచ్చరిస్తూ ఉండేదాని అర్థంకూడా తెలిసికోవలెను. ఇది ప్రతి నాగరకుడికీ చాలా అవసరము. విజ్ఞానము, కుశాగ్రబుద్ధి, వివేచనా శక్తి ప్రతి నాగరకుడికీ కావలసినవే. కేవలం బాహ్యరూపాడంబరంలోకి పరిణమించిన యాగాది ప్రణాళిక జాతీయజీవితంలో తన ముఖ్యార్థాన్ని కోలుపోతుంది. తన మతమును సజీవంగా ఉంచేబందుకు, అందలి యాగాది క్రతువుల నన్నిటిని గురించీ అతడు తెలిసికొనక తప్పదు. ఈ విషయంలో పురోహితులకూ మామూలు మానవునికీ భేద మేమీ లేదు. ప్రతివానికీ ఇవి కావలసినవే. తెలియదగినవే.

ఈ శ్రౌత గృహ విషయాలలో వాదమే కాకుండా కేవలం నీతిని (civic) గురించి చెప్పే భాగంకూడా ఉన్నది. ప్రతివాడూ న్యాయశాస్త్రమును తెలిసికొనవలెను. నాగరకులచే ఒకవిధమైన చట్టమును, నిబంధనను ప్రతివాడు గౌరవించాలి. రాజ్యముయొక్క సంఘముయొక్క నిశ్చలత, స్వాస్థ్యము సజీవమైన నాగరకత ఈ వైజ్ఞానిక గౌరవాన్ని కోరుతవి. ప్రతివాడూ న్యాయశాస్త్రమునకు దాసోహ మంటేచాలని తెలిసికొన్నలాభం లేదు. న్యాయముయొక్క పూర్వాపరాలుకూడా కావాలి. "స్వాధ్యాయో అధ్యేతవ్యః" అనే వేదవాక్యంలోవిధింపబడిన నిర్బంధ ఉన్నత విద్యావిధానముయొక్క ముఖ్యాశయము విద్యార్థియొక్క జిజ్ఞాసను తృప్తిపరచటమే. వేదములే యేమిటో మాత్రమే అతనికి చెప్పబడుటలేదు. ఆవిషయమంతా సూక్ష్మంగా పరిశీలింపబడి తర్కింపబడుతుంది. "న్యాయశాస్త్రమంతా అబద్ధము, ఉన్మాదసంహిత అని యెందుకనరాదు" నే వాక్యం సహితము విమర్శించి, తిరస్కింపబడ్డది. ప్రతివానికీ ఈ విషయాలలో స్వతంత్రతకలదు. తార్కికయుక్తమైన విషయాలన్నీ గైకొనబడినవి. విశ్వసింపదగిన వాటిని బలవంతంగా నెత్తిమీద పెట్టలేదు. మీమాంసాదర్శనంలో మొట్టమొదట విమర్శింపబడిన విషయము "వేదము ప్రామాణికమా" అనే. చెప్పినదానిని నమ్మవలసినదని యెవ్వరూ శాసించలేదు. సందేహాలన్నీ నిర్వృత్తి చెందిచేసే అంగీకరించేవారు. "ఆత్మను దర్శించవలెను, వినవలెను, తెరిస్కించవలెను, ఆపై ధ్యానించవలెను." అని వేదాంత విషయమును గురించి బృహదారణ్యకమునిన వాక్యము ధర్మశాస్త్రమునకు కూడా వర్తిల్లును. మానవుని సాంఘికజీవితంలో ధర్మశాస్త్రముయొక్క విలువను, నాగరకతను అభివృద్ధిపరచుటలో దాని ప్రాముఖ్యమును సరిగ తెలిసికొని, కృతనిశ్చయుడైన తర్వాతనే శిష్యుడు గురుకులమును వీడును. సత్యేమేదో అతనికిప్పుడు తెలియును. అతనిలో అది స్థిరముగ పాతుకొనబడును. కావున ప్రతివాడు సత్యధర్మాలను పాలించ బద్ధకంకణుడై గురుకులమును వీడును. ఈ సత్యధర్మములను గురించిన జ్ఞానము ఒకేఒక కులక్రమాగతమైనది కాని, వంశక్రమాగతమైనది కాని కాదు. ఇక్కడ అందరూ హక్కుగలవారు. ఈ అధికార మెవ్వరికీ నిరాకరింపబడలేదు. పైపెచ్చు ప్రతివానికీ ఇది తప్పనిసరి. నిర్బంధం చేసేవిగా చెప్పేవారు. ప్రతివానికీ ఆలోచించెడి శక్తిగలదు. ఆశక్తి ఉండక తప్పదు. ఇది సరిగలిగి యుక్తమైతేనే అతడు సత్యధర్మాలను కాపాడును. జ్ఞానము పరిప్రశ్నలవలనే కలగాలని సమగ్రంగా అన్నింటినీ విమర్శించి, ఇష్టము వచ్చినదానినే చేయాలని శ్రీకృష్ణు డర్జునకు చెప్పేరప్పుడు ఈ ఉన్నతి విద్యను పూర్తిగ నందినవానితోనే శ్రీకృష్ణుడు పలికినాడు.

"సత్యంవద ధర్మంచర"

ఈ విద్యలంతా వినాక తైత్తిరీయ ఏకాదశాధ్యాయంలో ఉన్న సలహాను గురువు తనను వీడిపోతు శిష్యునికిస్తాడు. ఈభాగములో ప్రథమం "సత్యంవద ధర్మంచర" అని కలదు. నిజముపలుకుము. ధర్మము నాచరించుము. వేదకాలంలో విద్యావిధానముయొక్క పరమోద్దేశము సత్యధర్మాలకు కాపాడుట మే. ఈఆదర్శము మీమాంసాశాస్త్రంలో సురక్షితముగ ప్రవంచింపబడినది. ఇందులో ధర్మజిజ్ఞాస చేయునది ఉత్తరమీమాంస, ధర్మముంటే శ్రౌతగృహ్యాదులు కావు. న్యాయశాస్త్రానికి మన్నమాట. ఇది ధర్మశాస్త్రాలలో కలదు. అందువలన పీడ్కోలుసందర్భంలో సత్యం వద, ధర్మంచర అనేకన్నా వేరే ఆదర్శమువ్వటం సమయోచితంకాదు.

తర్వాతి జీవితంలో విద్యను విస్మరించవద్దని శిష్యునికాదేశము (స్వాధ్యాయాన్ప్రమదితవ్యం). సత్యధర్మములను అతిక్రమించరాదు. (సత్యాన్న ప్రమదితవ్యం, ధర్మాన్న ప్రమదితవ్య) నాగరకత, విజ్ఞానముల ఉన్నతపథాలనుంచీ క్రిందకు పడిపోరాదు (కుశలాన్న ప్రమదితవ్యం). స్వార్థం కోసమై సత్యధర్మాలను త్యజించరాదు. (నూత్యై న ప్రమదితవ్యం). ఈ విధంగా ప్రతి నాగరకునికీ అత్యంతారసరములైన సలహాలెన్నో ఇచ్చట గలవు.

ఏ విద్యా సమగ్రం కాదు

ఏవిద్యావిధానమైనా సమగ్రం కాదనీ, అదే చిట్టచివరది కాదనీ, సుకువుకే తెలుసును. విద్య కేవలం పునాదివేసేది. జీవితంలో జరగబోయే వాటి నన్నింటినీ ముందే చూచి జాగ్రత్తపడటం కష్టం. తర్వాతి జీవితంలో సందేహాలు రాకతప్పదు. అలాంటివాటిల్లో అతనికే దారితోచకపోతే, జీవితవ్యాపారాలల్లో నాగరకతా ప్రతినిధుల ననుసరించాలి. వ్యాఖ్యానాది విషయాలలో వారి నేతృత్వమును గ్రహించాలి. ఇదే అంత్యోపదేశము.

ఇంకా ముఖ్యమైన విషయాలెన్నో ఈ భాగంలో బయలుదేరక తప్పదు. విద్యావిధానము స్వేచ్ఛగా ఉండేది. విద్య ఐనతర్వాత, ఇంటికి మరలివచ్చి, తన శక్తి కొలది, ఇచ్ఛ ననుసరించి ఆశ్రమపోషణానికి ధనము నివ్వటంలో స్వేచ్ఛకలదు. (ఆచార్య యత్ప్రియం ధనమాహృత్య). ఈవిద్య సమగ్రమై, శరీరమానసిక వాంఛలను తీర్చజాలనది. మామూలు దినకృత్యాలలో వంటచేయుటయు, పశువులను మేపటము మొదలైన చేతిపనులు నేర్చుకొనేవారు. అందువలననే దిలీప, నల, భీమ, నకుల, సహదేవులు గోపోషణాదికము చేయజాలినవారు. వీరే కుశాగ్రబుద్ధులు, యోగాభ్యాసులు. జాతివిచక్షణలేకుండా ఆకాలంలో విద్య ఇవ్వబడేది. స్త్రీలకు కూడా ఈ ఉన్నతవిద్య నిచ్చేవారు. అన్నింటికీ ప్రధానసూత్రంగా జీవితంలో ఆదరించవలసినది "సత్యంవద, ధర్మంచర" అనేది. దీనికే ఆవిద్య విధానమంతా ఉపయుక్తము.

[క్వార్టర్లీజర్నల్ ఆఫ్ మిథిక్ సొసైటీనుంచి.]

సంపాదకలేఖలు

భాషాయజ్ఞము

భాష అనంతమైనది. అది లేనిదే లోక వ్యవహారము, ఏవ్యవహారమున్ను నడవదు. జాతివిజ్ఞానమంతా దానిలో ఇమిడి ఉన్నది. దానిలోనే మెతలు జాతీయసంస్కృతికి తెలియజేసే అమృతపు ఘటికలు.

ఆంధ్రములోని సామెతలు అనంతముగా ఉన్నవి. కొన్నికొన్నిటినిమాత్రమే కొందరు సంగ్రహించి ఉన్నారు. మూడువేల తెలుగు సామెతలు గల గ్రంథ మొక్కటి మాత్రము నాకు తెలిసినంతమట్టు కిప్పటికి ప్రకటితమైనది.

తెనుగులోని సామెతల నన్నిటినీ ఒకచోట చేర్చేయజ్ఞమునకు దీక్షితుడనైనాను. ఎన్నిసామెత లేయేమూలల నిమిడియున్నవో చెప్పలేను. నేటికి 50,000 సామెతలు సంగ్రహించి ఆకారాదిగా వ్రాసిఉంచినాను. నాకు తృప్తిలేదు. ఒక లక్షసామెతలు నా సంగ్రహములోనికి చేరేవరకున్ను అరబృష్ఠానము చేసేకలేదని మహాసంకల్పము చేసుకొన్నాను. ఈ మహాయజ్ఞములో సాయపడినవారందరూ యజ్ఞహవిర్భాగమున కర్హులౌతారు.

ఇంతటి ప్రయత్నము ప్రపంచములోని మరియే భాషా విషయములోను జరిగి ఉండలేదు. ప్రపంచ వ్యాప్తిని పొందిన ఇంగ్లీషుభాషలోని సామెతలు నూరేండ్ల కృషికి ఫలితముగా సుమారు పదివేలు మాత్రము చేర్చుకో గలిగినారు. ఈ సామెతల కోసము ప్రపంచ నాగరకభాషలలోని సామెతల వాఙ్మయము నంతటినీ చూచినాను. ఆరూ ఇతర భాషలలోని సామెతలకు సరిపోయే తెనుగుసామెతలను చేకూర్చుకొనడానికే యీతరభాషాకృషి అంతా.

ఈ యజ్ఞములో ఆంధ్రు లందరున్ను భాగస్వాములు కావలె నని నా ఆహ్వానము. ఆంధ్రులే ఉద్యమమున కెట్లు తోడ్పడగలరు?

(1) ఎవరికి తెలిసినవాటిని వారు కాగితములపై వ్రాసి నాకు పంపవచ్చును.

(2) బడులలోను కళాశాలలలోను ఉపాధ్యాయులు, తెనుగు వ్యాకరణ కేర్పాటయిన గంటలో విద్యార్థులచేత వారికి తెలిసినవాటిని వ్రాయించి నాకు ఒక కట్టగా పంపవచ్చును.

(3) ముఖ్యముగా పల్లెటూళ్ల బడులలోని ఉపాధ్యాయులు తమతమ గ్రామములలో ప్రచారములో ఉన్నవాటిని సేకరించి నాకు పంపవచ్చును.

(4) సాధారణముగా పామరజనుల వాడుకలో కొన్ని అశ్లీలములైన సామెతలుంటవి. అశ్లీలము లని వాటిని విడువ నక్కరలేదు. అశ్లీలతను తొలగించి నేను సరిచేసుకొంటాను.

(5) నేను ప్రోగుచేసిన ఏభైవేలలో ఇవి ఉండకపోతవా అని ఎవ్వరున్ను ఉపేక్షచేయకూడదు. వారు పంపినవాటిలో ఏ కొన్ని ఉపయోగపడినా సంతృప్తి ఎక్కువ అవుతుంది.

(6) ఈ విషయములో జాతి, వయస్సు, స్త్రీపురుషభేదములతో పనిలేదు. ప్రతీవారికీ కొన్ని చక్కని సామెతలు తెలిసే ఉంటవి, అందరున్ను నాకు సహాయపడగలరు.

ఈ మహాయజ్ఞముమూలముగా ఆంధ్రభాష ప్రపంచభాషలలో అత్యుత్తమభాష అనే ప్రఖ్యాతికి వచ్చుట కందరున్ను సహాయపడుదురు గాక అని ప్రార్థిస్తున్నాను.

డాక్టరు చిలుకూరి నారాయణరావు

సాహిత్య సందేహం!

పూర్వకవి అప్పప్పుడు ప్రణీతం బయిన శకలేఖాపరిణయము ప్రబంధంబులోని సందేహము యీక్రింద వివరించుచున్నాడను. పండితులు తెలుపు ప్రార్థితులు.

(శకలేఖాపరిణయము, తృతీయాశ్వాసము 97 వ పేజీ) వ. ఎదురుకొని ధార్తరాష్ట్రుం గాంచి కుశలసమాచారంబు లడిగి తదనంతరంబ భూరిశ్రేణీరవంబులు చెలంగ వందిమాగధులు కైవారంబులు చేయ వారాంగనలు నాట్యంబులు గావింప పరశు పట్టిసబిండివాలా దియూయుధంబులు ధరించి వీరభటులు నడువసంకర్షణాండు రుర్యోధనుండోడ్కాని వచ్చు సమయంబున.

సం. ద్వారకనగరంబున గల
నారీమణు లాత్మవలరి, నవరత్నములన్
దీరిన సౌధాంతరముల
దేరితధాళోకనంబు చేయుచదమలోన్.
వ. చెలియా కన్గొను హస్తికక్ష్యనిడముం
జెన్నొంగు నాతేరుపై
గలవా డంబుజమిత్రత్తివరసత్కారంబుచేం
గుంతికిన్
దొలుమా లీతఁడు సూతపుత్రుఁ డనగా రుర్యోధనుం జేరి యా
బలభిత్సూనుని నాకి గెల్తు ననుచు న్భాసిల్లు గర్ణాత్మజోన్.

కర్ణుడు సూర్యవర ప్రసాదముచే కుంతికి బుట్టినవా డని యాదవాంగనలు సంభాషించుకొనుచున్నట్లు కవిగారు వ్రాసిరి. కర్ణుడు భానుసూను డని యీకథ జరగుకాలము నాటికియాదవాంగనలకు తెలియుట గమనింపదగిన విషయము. పండితులు విమర్శించెదరుగాక.

గొన్నాబత్తుల నూకరాజు

విద్యావిహీనః పశుః

తిరువాన్కూరు రాజ్యములో సర్వకళాశాలకు ఉపాధ్యక్షుడుగను (Vice-chancellor), ఆరాజ్యమునకు దివానుగాను వున్న సర్. సి. పి. రామస్వామి అయ్యరుగారు "సర్వకళాశాల ముఖ్యోద్దేశము" (The Purpos ofe a University) గురించి చిన్న పుస్తకమును వెలువడిచేసిరి. అందులో, జైనా, రష్యా దేశములలో, ప్రస్తుత మహాసంగ్రామకాలములోనే చేయబడిన గొప్పవిద్యాభివృద్ధిని గురించి వివరించిరి. జైనాలో బాంబులవల్ల కలిగిన అగ్నివర్షముచేత 108 సర్వకళాశాలలు మొదలగు గొప్ప విద్యాసంస్థలలో సుమారు 90 వరకూ ధ్వంసము చేయబడినను, వాటిన్నిటినీ తిరిగీ స్థాపించుటయేకాక 5 కొత్త సర్వకళాశాలలుకూడ నెలకొల్పబడినవట—ప్రజాబాహుళ్యములో నిరక్షరాస్యతకూడ తొలగించుటకు విశ్వప్రయత్నములు జయప్రదముగా గావింపబడినవట—సోవియట్ యూనియనులో (Russia) కూడ 10 వత్సరములలో ప్రజలెల్లరూ యీ ప్రాథమిక విద్య నభ్యసించు యేర్పాటులు గావింపబడినవి. ఇంగ్లండు దేశములో 19 వ శతాబ్దములోనే, దేశమందంతట ప్రజలు చదువనూ, వ్రాయనూ అలవడుటకు తగిన విద్యాచట్టములను ప్యాసుచేసిరి. గాని మన హిందూదేశములో 20 వ శతాబ్దము సగము ముగియవచ్చుచున్నా, నూటికి సుమారు 10 మంది జనులకన్న హెచ్చుమంది మాతృభాష చదువుటకు వ్రాయుటకూ అసమర్థులయివున్నారు. యీ స్థితి నాగరికతాప్రపంచములో గొప్ప మచ్చ (Blot). సుమారు 30 వత్సరముల క్రిందటనే యిందునురించి శ్లాఘనీయమయిన ప్రయత్నములు శ్రీ॥ శ్రీ॥ గోఖలే (Gokhale) గారు విశేషముగా చేసినమా అవి నిరర్థకమాయెను. యిప్పుడయినను గవర్నమెంటువారూ, లక్ష్మీపుత్రులయిన దేశీయులూ, తగినశ్రద్ధ వహించి కొలదికాలములోనే తగిన విద్యాసంస్థలనేర్పరిచి ప్రజలలోనున్న అజ్ఞానమనెడు అంధకారమును తొలగించెదరు గాక—"విద్యావిహీనః పశుః" అనుసూక్తి యెల్లరకూ విశదమే కదా! (ఒకవిలేఖరి)

సుప్రసిద్ధాంధ్ర విద్యాధురీణులయిన రా॥ సా॥ డా. బి. వి. నారాయణస్వామి నాయుడుగారి చిత్రపటాన్ని సర్ ఆర్. కే. షణ్ముగం శెట్టిగారు అన్నామలై విశ్వవిద్యాలయమునందు బహిర్గతి మొనర్చారు.

దీర్ఘకాల పరిమళమునకు

మైసూరు చందనసబ్బు

ఎల్లప్పుడు వాడుడు.

బహిష్టు—నెలలతరబడిగా నిలిచిపోయినచో 'కు మా 8' (కిలాస్సు) తీసికొనండి, ఋతుస్రావక్రమం క్రమపరచుటయేకాకుండా సంతానదోషాదులకుకూడా నివారిస్తుంది. రూ. 3/-, పోస్టేజి 12 అ. వేరు. మొదటివ్యాధులకు ప్రత్యేకమందు రూ. 5/- వి. అ. 12 వేరు.

Mrs. P. DEVEE, F. D. S., (M. A.) Tollygunge, Calcutta.

ఫ్లాస్కులు:—మెడికల్ స్టోర్సు, సంబూరు.

ARSENO-TYPHOID has been successfully used since 1928 in FILARIAL FEVER, ELEPHANTOID LEG, HAND and every form of FILARIA

ARSENO-TYPHOID

Particulars Free From
CALCUTTA CLINICAL RESEARCH
CHOWRINGHEE ROAD, CALCUTTA.



అలెంబరీస్ పాస్టిలెస్

ఆదగ్గును నివారించును.

వారఫలాలు

దైవజ్ఞులు శ్రీ రావినూతల ఆంజనేయులు

డిసంబరు 6-తేదీమొ॥ డిసం 12-తేదీవ॥

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నములు ననుసరించి గ్రహింపవలెను. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారవలసును గాన పరమప్రమాణములుగ నెంచరాదు.]

గ్రహస్థితి

రవి (వృశ్చికం) చంద్రుడు (మీన, మేష, వృషభ, మిథునములు) కుజుడు (వృషభం), బుధుడు (ధనుస్సు), గురువు (సింహం), శుక్రుడు (తుల) శని (మిథునం). 6. గురు, బుధ (కోణం) 8. శుక్ర, చంద్ర (అభిముఖం) 11. కుజ, చంద్ర. 12. శని, చంద్ర (ఏకాంశ).

ధరలు

గ్రహబల వీక్షణముల ననుసరించి వ్రాయబడినవి. కేవలము అనుసరణీయములు కావు

పట్టు, ప్రత్తి, (నూలు)

పట్టు నిలిచియుండును. ప్రత్తి (జారిల్లు) క్రమేణా ప్రోత్సాహకరము. నూలు లౌక్కికముగా కొంత హెచ్చును. కాని వ్యాపారము సాఫీగా నడవదు.

బంగారు - వెండి

8 నుంచి చలామణి క్రమేణా హెచ్చును.

వాటాలు

చలామణి కొద్దివారలతో నిలిచియుండును.

ధాన్యములు – ఆహారవస్తువులు

పొట్లుధాన్యములు (వరి-మొ॥) క్రయవిక్రయములు హెచ్చును. నూనెలూ, వేరుశనగ మొ॥ నూనెగింజలు కొంత ధర హెచ్చును. నెయ్యి నిలిచియుండును. మిరియములు కొనుట లాభకరము.

లగ్నఫలములు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈ వారంలో మీరు మీ వృత్తివ్యాపారాల్లో ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా శ్రమ కలగడమే కాక ప్రతికూలతకూడా ఏర్పడుతుంది. ప్రయాణం అనుకున్నట్లు నడవదు. అయినవారూ, మిత్రులూ మనస్సుకు నొప్పి కలిగిస్తారు. కుటుంబస్థితి మేలుగా వుంటుంది. పరిష్కారాలూ, నూతన యత్నం ప్రస్తుతం మానండి.

వృషభం (కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో 8, 9 ల్లో తప్ప మీ కార్యక్రమం నిర్విఘ్నంగా సాగిపోతుంది. సప్తమంలో రవి దూరప్రయాణవాంఛ కలిగిస్తాడు. వృత్తివ్యాపారాలు ఆదాయకరంగా వుంటవి. సమయంలో సహాయం అందడంవల్ల ఆర్థికచిక్కులు తొలగుతవి. దరాస్థిపరిష్కారానికి బాగా వుంది. నూతన మిత్రాలు 6, 8 లాభకరం. 9, 10 కండ్లు మంట, జలుబుభారం.

మిథునం (మృగశిర 3,4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో 10.11 లో తప్ప అన్నిరంగాల్లోకూడా మిశ్రమస్థితి ప్రోత్సాహకరంగా వుంటుంది. వ్యయంలో కుజుడు వక్రంలో వున్నా శుభగ్రహబలం బాగావుండడం చేత వృత్తివ్యాపారాలూ, ఉద్యోగం అనుకున్నట్లు జరగిపోతవి. ప్రయాణ వారాంతంలో కాని సాగదు. ఇతరుల అభిప్రాయానుసారం ప